Postel No. MBN/08/2016-2018




# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :24 | సంచిక :259 | సంపాదకులు: కోటకొండ ఎల్ల విజయరాజు | ఆదివారం 11 జనవరి 2026 | పేజీలు :12 | వెల రూ5 /-

# ఆ ఐదుగురు ఎవరు...

**హైదరాబాద్, జనవరి 10:**తెలంగాణ క్యాబినెట్లో..ఇప్పుడు ఒకటే చర్చ. అమాత్యులపై ఆరోపణలు..వివాదాలతో..ఎవరి సీటుకు ఎసరు వస్తుందనేది హాట్ టాపిక్ అవుతోంది. ఇప్పటిదాకా ఖాళీగా ఉన్న రెండు బెర్తులపైనే ఆశలు పెట్టుకున్న ఎమ్మెల్యేలకు..ఇప్పుడు ఖాళీ కాబోయే బెర్తులూ కూడా ఊరిస్తున్నాయట. దక్షణ తెలంగాణకు చెందిన సీనియర్ మంత్రి ఓ మహిళా అధికారితో నడిపిన..నడుపుతున్న వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.ఎక్కడ చూసినా ఆ మంత్రెవరు..? ఆ అధికారెవరన్న చర్చే. ఆయన తెరచాటు వ్యవహారాలు..సర్కార్‌కు బ్యాడ్ నేమ్ తెచ్చిపెడుతున్నాయట. సదరు మంత్రి కారణంగా ఇద్దరు మహిళా అధికారుల బదిలీలు కూడా జరిగాయటపార్టీలో అందరికన్నా తానే సీనియర్ అని చెప్పుకునే ఆ సదరు అమాత్యుల వారికి సంబంధించిన పూర్తి డేటా..ఇంటలిజెన్స్ రిపోర్టు ఢిల్లీకి కూడా చేరిపోయిందట. దీంతో



గత అసెంబ్లీ సమావేశాల్లో ఒంటికాలిపై లేచిన ఆ అమాత్యుడు..ఈ సెషన్‌లో పూర్తిగా సైలెంట్ అయిపోయారట.

ఈ నేపథ్యంలోనే ఆయన కుర్చీకి ఎసరు తప్పదనే ప్రచారం జరుగుతోంది.ఇక దక్షణ తెలంగాణకే చెందిన మరో సీనియర్ మంత్రిది ఇదే పరిస్థితి అంటున్నారు. ఎన్నికల ముందే హస్తం గూటికి చేరి..ఇప్పుడు అమాత్యులుగా ఉన్న ఆ మంత్రిగారికి కూడా ఉద్వాసన తప్పదంటున్నారు. ఆర్టీఐ ద్వారా తన శాఖలోని అధికారుల దందాలను ఆ మంత్రే బయట పెట్టడమే కారణమనే టాక్ నడుస్తోంది. వీరిద్దరూ తెలంగాణ ఉద్యమానికి తామే బ్రాండ్ అంబాసిడర్లం అని కూడా చెప్పుకునే నేతలే కావడం మరో విశేషం.ఇక మరో ఉత్తర తెలంగాణ మంత్రిది ఇంకో కథ. హైదరాబాద్‌లో అంతా తానై చక్రం తిప్పుతున్న సదరు మంత్రి చేష్టలు..సర్కార్‌కు హెడెక్‌గా మారాయట. మహిళా అధికారులు, నేతలతో జోక్‌లు..వింత పలుకులతో ఆయన తీరు చర్చనీయాంశంగా మారిందంటున్నారు. సదరు మంత్రి తీరుపై ఇప్పటికే కొందరు అధికారులు..



## కాంగ్రెస్ గూటికేనా...

**హైదరాబాద్, జనవరి 10:**తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాసనమండలి వేదికగా తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. తన రాజీనామాను ఆమోదించాల్సిందేనని ఆమె నిండు సభలో పట్టుబట్టడం, మండలి ఛైర్మన్ దాన్ని పునరాలోచించుకోవాలని సూచించడం వంటి పరిణామాలు ఒక పొలిటికల్ థ్రిల్లర్ ను తలపిస్తున్నాయి. అయితే, ఈ రాజీనామా వెనుక కేవలం అసంతృప్తి మాత్రమే ఉందా? లేక దీని వెనుక ఒక భారీ రాజకీయ వ్యూహం దాగి ఉందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారిందిశాసనమండలిలో కవిత ప్రవర్తించిన తీరు బీఆర్ఎస్ శ్రేణులను సైతం విస్మయానికి గురిచేసింది. తన రాజీనామా లేఖను ఆమోదించాలని ఆమె ఛైర్మన్ ను కోరగా, తొందరపడవద్దని, నిర్ణయంపై పునరాలోచించుకోవాలని ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. అయినప్పటికీ, కవిత తన నిర్ణయానికి కట్టుబడి ఉంటారా లేక ఛైర్మన్ సూచన మేరకు వెనక్కి తగ్గుతారా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్ గానే ఉంది. కానీ, సభలో ఆమె బీఆర్ఎస్ పార్టీ విధానాలపై, నాయకత్వంపై పరోక్షంగా నిప్పులు చెరిగిన తీరు చూస్తుంటే.. గులాబీ పార్టీతో ఆమె బంధం తెగిపోయినట్టేనని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ మొత్తం ఎపిసోడ్ లో కవిత చేసిన ఒక వ్యాఖ్య అత్యంత కీలకమైనది. "వచ్చే ఎన్నికల నాటికి 'జాగృతి' ఒక శక్తిగా రూపాంతరం చెందుతుంది, అందరూ ఆశీర్వదించాలి" అని ఆమె కోరడం వెనుక పెద్ద ప్లాన్ ఉందని అర్థమవుతోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో సాంస్కృతిక సారథిగా ఉన్న తెలంగాణ జాగృతిని ఇప్పుడు పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మార్చే యోచనలో కవిత ఉన్నట్లు స్పష్టమవుతోంది. బీఆర్ఎస్ లో ఇన్నాళ్లుగా ఉన్న అసమ్మతిని, తనకంటూ ఉన్న వ్యక్తిగత క్యాడర్ ను జాగృతి వేదికగా ఏకం చేయడం ఆమె తక్షణ కర్తవ్యంగా కనిపిస్తోంది.కవిత కొత్త పార్టీ పెడతారన్న వార్తల నడుమ.. అత్యంత



## తిట్ల దండకంలో తండ్రినే మించిపోతున్న కేటీఆర్?

**హైదరాబాద్, జనవరి 10:**తెలంగాణ రాజకీయ యవనికపై ఇప్పుడు ప్రజా సమస్యల చర్చ కంటే.. వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలమే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఒకప్పుడు ఉద్యమ సెగతో రగిలిన తెలంగాణ గడ్డపై ఇప్పుడు రాజకీయ కక్షలు బూతుల పర్వాలు రాజ్యమేలుతున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వైఖరి ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. తన తండ్రి కేసీఆర్ వేసిన తిట్ల బాటలో నడుస్తూ.. - మిగతా3లో

## వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు...

### క్యూర్, ప్యూర్, రేర్ ప్రణాళికలను పరిచయం చేయాలి:సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:**రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పెట్టుబడులను సాధించడమే ధ్యేయంగా దావోస్లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం (ప్రపంచ ఆర్థిక సదస్సు)--2026 సదస్సులో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ను, దానికి అనుగుణంగా రూపొందించిన క్యూర్, ప్యూర్, రేర్ ప్రణాళికలను ప్రపంచానికి పరిచయం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్దేశించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ముందుకు సాగుతోందని పునరుద్ఘాటించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గడిచిన రెండేళ్లలో దావోస్ ప్రపంచ - మిగతా3లో



## మీడియా సంస్థలు అలా చేయడం సరికాదు

### మహేశ్ గౌడ్

**హైదరాబాద్, జనవరి 10 :** తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారమవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చ చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవానికి దూరంగా కథనాలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఎంతో కష్టపడితే తప్ప మంత్రులు ఈ స్థాయికి చేరుకోరని.. అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురించడం మానేయాలని విజ్ఞప్తి చేశారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా? అని ప్రశ్నించారాయన. రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి




ఎక్కడిది? అని నిలదీశారు. రాజకీయాల్లోకి - మిగతా3లో

## మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదు

### మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, జనవరి 10:** మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం అవడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అబండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. అప్పుడే సగం చనిపోయా.. ఇబ్బంది పెట్టొద్దు..రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా



తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, - మిగతా3లో

## కేంద్ర ఆర్థికమంత్రి దృష్టికి రాష్ట్ర అవసరాలు, అంశాలు

### : డిప్యూటీ సీఎం భట్టి

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో బడ్జెట్ సన్నాహక సమావేశం కొనసాగుతుంది. ఈ సమావేశంలో తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు.



అంతకుముందుకు ఈ సమావేశంపై డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర అవసరాలు, రాష్ట అంశాలపై సమావేశంలో కేంద్ర ఆర్థికమంత్రి దృష్టికి తీసుకెళ్తానని వాటి పై ప్రతిపాదనలు ఇస్తామని అన్నారు. రాష్ట ప్రయోజనాలకు సంబంధించి (విద్య) యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు, వైద్యం ,మౌలిక సదుపాయాలపై సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. తెలంగాణలో నిర్మించే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, రీజనల్ రింగ్ రోడ్, మూసి ప్రక్షళన, మెట్రో రైలు , జాతీయ ఉపాధి హామీ పథకం , యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటుకు ఆర్థిక సహకారాన్ని కోరుతామన్నారు.

## రష్..రష్ గా బస్టాండ్లు, రైల్వేస్టేషన్

**హైదరాబాద్, జనవరి 10:**తెలుగు వారికి పెద్ద పండగ సంక్రాంతి. ఎంత దూరంలో ఉన్నాసరే సంక్రాంతికి ఊరు వెళ్లాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉంటుంది. అందుకే సొంతూళ్లకు బయల్దేరే వారితో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రోడ్లు జామ్ అయ్యాయి. బతుకుదెరువు కోసం వచ్చి వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఏదో వాహనం పట్టుకొని ఊరికి వెళ్దామని బయల్దేరడంతో ఆర్టీసీ బస్‌లు, ట్రైన్స్, ప్రైవేటు వాహనాలు అన్నీ కూడా కిటకిటలాడుతున్నాయి. ఇలా పట్టణాల నుంచి పల్లెలకు వెళ్తున్న జనంతో రోడ్లు కిక్కిరిసి పోగా, రైల్వేస్టేషన్లు, బస్టాండ్, విమానాశ్రయాలు కూడా రద్దీగా మారాయి. ఏటా కనిపించిన దృశ్యాలే సీన్లే రిపీట్ అయ్యాయి. తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో వాహనాలు బారులు తీరాయి. సంక్రాంతికి వెళ్లే వాహనాలతో టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల కొద్ది వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నా రద్దీని నియంత్రించడం అధికారుల వల్ల కాలేదు. టోల్ ప్లాజాల వద్దే కాకుండా హైదరాబాద్ శివారు ప్రాంతాలు, బెంగళూరు శివార్లలో ట్రాఫిక్ జామ్ జనాలకు చుక్కలు చూపిస్తోంది.



ప్రస్తుతం ఈ ట్రాఫిక్ క్లియర్ అవ్వడానికి గంటల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. సంక్రాంతి రద్దీని తట్టుకునేందుకు రైల్వే శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రెగ్యులర్‌గా నడిచే రైళ్లకు - మిగతా3లో

## సంపాదకీయం

# ప్రజాస్వామ్యం పరిఢవిల్లేనా?

ప్రజాస్వామ్య సౌధం నాలుగు స్తంభాలపై నిలిచి ఉంది. చట్టసభలు, కార్యనిర్వాహక శాఖ, న్యాయ వ్యవస, మీడియా. ఈ నాలుగు స్తంభాలలో ముఖ్యమైన చట్టసభలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరపవలసిన బాధ్యత ఎన్నికల కమిషన్, ప్రభుత్వాలదే. ముఖ్యంగా లోక్‌సభ శాసనసభలకు ఐదేళ్లకొకసారి లేదా కాస్త ముందుగా గాని ఎన్నికలు నిర్వహిస్తుండగా మిగిలిన స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చేస్తూ నిర్వీర్యం చేస్తున్నారు. ఐదేళ్లు నిండిన తర్వాత వీటికి ప్రత్యేక అధికారులు నియమించి పాలన సాగిస్తున్నారే కానీ ఏదో ఒక కుంటిసాకుతో వాటికి ఎన్నికలు జరపడం లేదు. ఫలితంగా వాటికి రావలసిన కేంద్ర నిధులు విడుదల కాక అభివృద్ధి పడకేస్తున్న పరిస్థితి నెలకొంది. ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు ఎక్కడలేని ఉత్సాహం వస్తుంది. ఏదో విధంగా అబద్ధపు ప్రచారాల తోనూ, అలవికాని హామీలతోనూ ఓటర్లను ఆకర్షించవచ్చు. తమ ఓటు షేర్ పెంచుకునే ప్రయత్నం చేయవచ్చు. అధికార పక్షం బలప్రదర్శనకు, అంతో ఇంతో అధికార దుర్వినియోగానికి మంచి అవకాశం. కాగా ప్రతిపక్షాలకు విమర్శల బాణాలు సంధించడానికి, అధికార పక్షాన్ని ఇరుకున పెట్టే దానికి సువర్ణ అవకాశం. పోటీ చేసే అభ్యర్థులకు నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి ఫలితాల ప్రకటన వరకు గొప్ప టెన్షన్. తెగించి ఖర్చు చేస్తున్నా అందుకు అనుకూలమైన ఫలితం వస్తుందో లేదో అన్న ఆందోళన వారిని ఆవహించి ఉంటుంది. ఎన్నికల కమిషన్ కంటపడకుండా ఖర్చు చేయాలి. అందరినీ 'సంతృప్తి' పరచుకుంటూ పోవడం అతడికి అత్యవసరం. ఈ మహా ప్రక్రియలో చివరి బకరా ఓటరు. ఆశించి భంగపడటం అతడి నైజం. అందుకే ఈ మధ్య అభివృద్ధి జరుగుతుందని, తమ జీవితాలు బాగుపడతాయని సగటు ఓటరు విశ్వసించడం లేదు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఇచ్చే సొమ్మునే ఆశిస్తున్నాడు, దానికి ఆశపడుతున్నాడు. మన వ్యవస్థలో ఎన్నికల అక్రమాలు, నిబంధనల అతిక్రమణ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. పోటీ అభ్యర్థులను బెదిరించడం, లొంగదీసుకునే ప్రయత్నం చేయడం, కొంతమంది అభ్యర్థులతో లోపాయకారి ఒప్పందాలు నేటి ఎన్నికల ప్రక్రియలో భాగమయ్యాయి. ముఖ్యంగా ఎన్నికల ముందు రోజు జరిగే అక్రమాలకు, దుర్మార్గాలకు అంతులేకుండాపోయింది. పోలింగ్‌నాడు కూడా ఓటరుకు తన ఓటు తాను వేసేంతవరకు నమ్మకం లేదు. అంటే ప్రతిచోట ఎన్నికల ప్రక్రియ అపహాస్యం అవుతుండగా ప్రజాస్వామ్యంపై విశ్వాసం సన్నగిల్లుతున్నది. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారుతున్నది. జాతీయ స్థాయిలో కార్పొరేట్లు తమకు అనుకూలమైన ప్రభుత్వాల కోసం వందల వేల కోట్లు పార్టీలకు విరాళాలు ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తున్నాయి. గతంలో పెద్ద పదవులకు అంటే ఎంపి, ఎంఎల్ఎ లాంటి వాటికి విదేశాలలో ఉన్న వారు సైతం దేశానికి వచ్చి ఏదో ఒక పార్టీ టికెట్ సంపాదించి పోటీ చేయడం పదవులు అనుభవించడం మనకు అనుభవమే. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు అభ్యర్థులు విదేశాల నుండి 'దిగుమతి' అవుతున్నారు. కొంతమంది తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి లేదా పదవి విరమణ చేసి మరీ ఈ సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేశారు. అంటే వారికి 'సేవా తత్పరత' ఎక్కువవుతున్నది. మాతృభూమిని అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు వారు చెప్పుకోవడం సంతోషమే. కానీ అది ఐదేళ్ల తర్వాత ఆ గ్రామ ప్రజలు ఇవ్వవలసిన తీర్పు మాత్రమే. మన దగ్గర మహిళా అభ్యర్థులు పదవులకు ఎంపికైనా కానీ వారి 'మగమహారాజు'లే పరిపాలిస్తుంటారు. అనధికార పరిపాలకులుగా చలామణి అవుతుంటారు. పదవులు మహిళలకు, అధికారాలు వారి భర్తలకు. కొన్ని సందర్భాలలో సమావేశాలకు సైతం వారి భర్తలే హాజరై చర్చల్లో పాల్గొంటూ నిర్ణయాత్మక శక్తిగా వ్యవహరించడం శోచనీయం. మాటల్లోని మహిళాభ్యున్నతి గడప దాటడం లేదు. తరతరాలుగా జీర్ణించుకొని పోయిన పురుషాధిక్యం సమాజంలో మహిళలకు అడుగడుగునా ఆటంకాలు ఏర్పరచుతూ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూనే ఉంది. కొన్నిచోట్ల దళిత గిరిజన సర్పంచులపై ఆ గ్రామంలోని ఆధిపత్య కులాలు తమ పెత్తనం చెలాయిస్తుండటం చూస్తూనే ఉన్నాం. కొంతమంది మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు తమ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఇతర నియోజకవర్గాలను చిన్నచూపు చూస్తారు లేదా నిర్లక్ష్యం చేస్తారు. వీరు రాష్ట్రం మొత్తానికి లేదా దేశం మొత్తానికి బాధ్యులు అనే విషయం మరవడం బాధాకరం. పదవి స్వీకారం నాడు ఏ వ్యక్తికి, ప్రాంతానికి అనుచితంగా లేదా పక్షపాతంతో వ్యవహరించబోమని దైవసాక్షిగా ప్రమాణం చేస్తారు. ప్రజలు ప్రశ్నించడం మానుకున్నారు. ప్రశ్నించిన వాడి ఉనికి ప్రశ్నార్థకమవుతున్నది. అందుకే అవినీతికి అంతులేకుండా పోతున్నది. న్యాయం అందడానికి, పొందడానికి కాలము, డబ్బు ఖర్చవుతున్నాయి. సామాన్యుడి సహనానికి పరీక్షగా మారింది. రాజకీయాలలో డబ్బు జోక్యం ఎక్కువైంది. అందుకే గతంలో లాయర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, మేధావులు, సంఘ సంస్కర్తలు రాజకీయాలు నడపగా నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మద్యం వ్యాపారులు, నేరచరితులు రాజకీయాలను ఆక్రమించారు, విలువలను పాతరేశారు. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కూడా రాజకీయాల పట్ల ఆకర్షితులవుతున్నారే కానీ వాటిని ప్రక్షాళన చేయలేకపోతున్నారు. అందులో విజయం సాధించలేకపోతున్నారు. రేపటి తరానికి దిశానిర్దేశం చేయలేకపోతున్నారు. రాజకీయ నాయకులకు, ఉద్యోగులకు లాగా ఒక నిర్దిష్టమైన అర్హత లేకపోవడం ఈ వ్యవస్థ దురదృష్టం. ఓటుకు ఈసారి గిరాకీ మరీ పెరిగింది. దూరతీరాలలో ఉన్న వారు సైతం తమ సొంత ఊరుకొచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు అభ్యర్థుల ఖర్చుతో. ఒక పెద్ద మనిషి ప్రత్యేకించి విదేశాల నుండి విమానంలో విచ్చేసి తన హక్కును కాపాడుకొని ఓటు విలువ తెలియజేశాడు. నిన్నమొన్నటి ఎన్నికలలో ఒకచోట ఒక ఓటు విలువ 40 వేలు పలికినట్లుగా చదివాం. కొన్ని చోట్ల కోట్లు చేతులు మారుతున్నట్టుగా చదువుతున్నాం. అంతో ఇంతో ఈ దేశంలో ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టిన టిఎన్ శేషన్ సదాస్మరణీయుడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశంలో జిల్లాకు ఒక శేషన్ కూడా సరిపోడేమో! ఆ పిల్లిమెడలో గంటకట్టేది ఎవరో? ఆశగా ఎదురు చూద్దాం. ఇక గ్రామాల్లో శాంతి నెలకొంటుందని, అవి అభివృద్ధి పథంలో సాగుతాయని కోరుకుందాం.

## స్పైలుగా చిన్నారులు..

# మారని పాకిస్తాన్ వైఖరి



**న్యూఢిల్లీ, జనవరి 10:** పాకిస్తాన్‌కు ఎన్నిసార్లు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోవడం లేదు. ఉగ్రవాద సంస్థలతోపాటు ఐఎస్ఐతో కుట్రలు చేస్తూనే ఉంది. తాజాగా ఐఎస్ఐ కుట్రను మన భద్రతా బలగాలు గుర్తించాయి. అయితే ఇందులో అభం శుభం తెలియని 15 ఏళ్ల పిల్లలు ఉండడం ఆందోళన కలిగిస్తోంది. పఠాన్‌కోట్‌లో 15 ఏళ్ల బాలుడిని పోలీసులు అరెస్టు చేశారు. సాధారణ జీవితం గడుపుతున్న అతను రక్షణ స్థావరాలు, భద్రతా సిబ్బంది ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పంచాడు. ఈ ఘటన ఐఎస్ఐ ఆన్‌లైన్ గ్రూమింగ్ వ్యూహాన్ని బయటపెట్టింది. జమ్మూ సాంబార్ ప్రాంతం నుంచి పఠాన్‌కోట్‌లోని బంధువుల ఇంటికి వచ్చిన ఈ అబ్బాయి వివిధ చోట్ల తిరిగి ఫొటోలు, వీడియోలు సేకరించాడు. రక్షణ శాఖ ఆఫీసులు, నివాసాలు, వాహనాలు లక్ష్యాలు. పోలీసు విచారణలో సోషల్ మీడియా గ్రూపుల్లో అజ్ఞాతుల సూచనలపై ఇలా చేశాడు. ఫొటోలు, వీడియోలను ఓ గ్రూపులో పోస్టు చేశాడు. బాలుడి తండ్రి చనిపోయి పేదరికంలో ఉన్నాడు. ఐఎస్ఐ ఏజెంట్లు డబ్బు పంపుతూ సమాచారం సేకరించారు. ఆన్‌లైన్ గ్రూమర్లు పిల్లలను ఆకర్షించి నేరాలకు ప్రేరేపిస్తారు. ఇలాంటి బాలురు ఐఎస్ఐకి మిలిటరీ కదలికలు, ఆయుధాల వివరాలు సరఫరా చేస్తున్నారు. పఠాన్‌కోట్ ఎయిర్ బేస్, సరిహద్దు రక్షణ వ్యవస్థలు కీలకం. 2016 జైష్ దాడి ఇక్కడే జరిగింది. అంబాలాలో ప్రైవేటు ఉద్యోగిని అరెస్టు చేశారు. మిలిటరీ పాస్‌తో లోపలికి వెళ్లి సరుకులు అందించే సందర్భంలో ఐఎస్ఐ హనీట్రాప్, బ్లాక్‌మెయిల్‌తో సమాచారం సేకరించింది. 15--16 ఏళ్ల పిల్లలను కూడా ఉపయోగిస్తున్నారు. ఈ ఘటనలు భద్రతా ఏజెన్సీలను హెచ్చరికలో ఉంచాయి. పిల్లల ద్వారా సమాచారం సేకరణ కొత్త ఆందోళన. రక్షణ స్థాపనల చుట్టూ పరిశీలనలు పెరిగాయి. పోలీసులు మైనర్‌పై చర్యలు తీసుకుంటూ గ్రూమర్లను గుర్తించాలని ప్రయత్నిస్తున్నారు. పిల్లలను లక్ష్యంగా చేసుకున్న ఈ వ్యూహం జాతీయ భద్రతకు సవాలు. తల్లిదండ్రులు, సమాజం ఆన్‌లైన్ కార్యకలాపాలపై అవగాహన పెంచుకోవాలి. భద్రతా దళాలు సోషల్ మీడియా మానిటరింగ్‌ను బలోపేతం చేయాలి.

# అఘోరి రోజు ఆదాయం 30 వేలు...

**హైదరాబాద్, జనవరి 10:** శవ్యాప్తంగా సంచలనం రేపిన 'అఘోరీ శ్రీనివాస్ణ ని అంత తేలికగా మర్చిపోగలమా?..మగవాడు అయినప్పటికీ లేడీ అఘోరీ గా మారి, మాయ మాటలు చెప్పి, అమాయకులను మోసం చేసి కోట్ల రూపాయిల సంపాదన అతి తక్కువ సమయం లోనే సంపాదించాడు. అంతే కాదు, ఇతను ఆడవాళ్లను లొంగదీసుకోవడం లో కూడా నేర్పరి. శ్రీ వర్షిణి అనే అందమైన అమ్మాయిని మాయ మాటలు చెప్పి తన వెంట తిరిగేలా చేసాడు. రెండు నెలల పాటు ఆ అమ్మాయి అతనితో కలిసి ప్రయాణం చేసింది. కుటుంబ సభ్యులు వర్షిణి కోసం వెతకాని ప్రదేశం అంటూ లేదు. అంతలా మాయ చేసి తన వెంట తీసుకొని వెళ్ళిపోయాడు. అయితే ఎట్టకేలకు అఘోరి శ్రీనివాస్ దుర్మార్గాలను గమనించిన పోలీసులు అతన్ని అదుపులో తీసుకున్నారు. అయితే రెండు నెలల పాటు అతనితో కలిసి తిరిగి శ్రీ వర్షిణి అనే అమ్మాయి, రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ ఇంటర్వ్యూ లో ఆమె మాట్లాడిన మాటలు చూస్తే ఆశ్చర్యపోక తప్పదు. ఆమె మాట్లాడుతూ 'రెండు నెలల పాటు నేను అతనితోనే ఉన్నాను. దేవాలయాలకు బాగా తిప్పేవాడు, అక్కడ ప్రసాదాలు తీసుకోవడం, పడుకోవాలని అనుకుంటే ఎక్కడైనా పెట్రోల్ బంక్ వద్ద కారు ఆపేసి నిద్రపోవడం వంటివి చేసేవాడు. మంచి ఫేమ్ ఉన్న వ్యక్తి కాబట్టి, భక్తులు ఆయన కారు స్టిక్కరింగ్ ని చూసే వచ్చేవాళ్ళు. ఒక్కొక్కరు 500 , లేదా వెయ్యి రూపాయిలు ఇవ్వడం, కారు కి పెట్రోల్ ఫుల్ ట్యాంక్ చేయించడం, ఫుడ్ తినిపించడం, ఖరీదైన బట్టలు పెట్టడం వంటివి చేసేవారు. అలా రోడ్డు మీద వెళ్తున్న సమయం లో అతనికి ఎవరో ఒకరు ఎంతో కొంత డబ్బులు ఇస్తూనే ఉండేవాళ్ళు. అలా రోజుకి అతను పాతిక నుండి 30 వేల రూపాయిలు సంపాదించేవాడు. పెట్రోల్ ఫ్రీనే, డబ్బు ఫ్రీనే, ఆహారం ఫ్రీనే, ఇంకేమి ఉంది చల్లగా ాజ పెట్టుకొని పాడుకోవడమే అతను చేసే పని' అంటూ చెప్పుకొచ్చింది. ఇంత జరుగుతుంటే మీకు అతన్ని ఎప్పుడు ప్రశ్నించాలని అనిపించలేదా అని యాంకర్ అడిగిన ప్రశ్నకు, వర్షిణి సమాధానం చెప్తూ 'ఆశ్రమాన్ని నిర్మించాలని అనేవాడు. నేను అతన్ని అప్పట్లో గుడ్డిగా నమ్మేసాను, ఒక ట్రాన్స్ లోకి వెళ్ళిపోయాను. అతనే లోకం అంటూ తిరిగాను కదా, అందుకే అన్నీ నమ్మేదాన్ని' అంటూ చెప్పుకొచ్చింది. మీ కుటుంబ సభ్యులు నిన్ను అతి కష్టం మీద వెతికి మూడు వారాల తర్వాత ఇంటికి తిరిగి తీసుకొచ్చారు కదా, అప్పుడు మళ్లీ మీరెందుకు పారిపోయారు అని యాంకర్ అడగ్గా 'దాదాపుగా పారిపోయాను అనే అనుకోండి, కానీ మధ్యలో కొంతమంది ఉన్నారు. వాళ్ళ వల్లే నేను వెళ్లాల్సి వచ్చింది' అంటూ చెప్పుకొచ్చింది.

# భారత్ ను టార్గెట్ చేసిన ట్రంప్




**న్యూఢిల్లీ, జనవరి 10:** ట్రంప్ పాలిటిక్స్‌లో కొత్త మలుపు ఇది. వెనుజువెలాలోకి అమెరికా సైనికులను పంపించి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యను కిడ్నాప్ చేశారు. ఈ క్రమంలో ఆ దేశంలోని చైనా, రష్యా డిఫెన్స్ సిస్టం విఫలమయ్యాయి. దీంతో అమెరికా ఆపరేషన్ విజయవంతమైంది. దీంతో ట్రంప్‌కు అహంకారం తలకెక్కింది. దీంతో క్యూబా, ఇరాన్, కొలంబియా, మెక్సికోతోపాటు భారత్‌ను టార్గెట్ చేశారు. వెనెజువెలాలో మదురో దంపతులను లక్ష్యంగా చేసుకుని యుఎస్ విజయవంతమైంది. రష్యా ఎస్--300, చైనా రాడార్లు అమెరికా చొరబాటును పసిగట్టలేకపోయాయి. దీంతో యుఎస్ ఆయుధాల ఆధిపత్యాన్ని నిరూపించింది. ఈ సంఘటన ఆయిల్ వనరులపై యుఎస్ ఆకాంక్షలను స్పష్టం చేస్తోంది. వెనుజువెలాలోని 303 బిలియన్ బ్యారెల్ల క్రూడ్ ఆయిల్‌ను తరలించుకుపోవడానికి యుఎస్ కంపెనీలను ట్రంప్ ప్రోత్సహిస్తున్నారు. వెనుజువెలాలో విజయం తర్వాత ట్రంప్ ఇప్పుడు మరో ఐదు దేశాలపై ఫోకస్ పెట్టాడు. వెనెజువెలాపై ఆధారపడి ఉన్న క్యూబాను త్వరగా కూల్చివేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఆయిల్ సరఫరాలు ఆగిపోతే ఇది సులభమవుతుందని వ్యూహం. అందుకే క్యూబాను ఫస్ట్ టార్గెట్ చేశారు. క్యూబాకు చెందిన మచాడో కూడా అమెరికాకు మద్దతు ఇస్తున్నారు. ఇరాన్‌పై మునుపటి దాడుల్లోనూ రష్యన్ టెక్నాలజీ విఫలమైంది. కొలంబియా అధ్యక్షుడు పెట్రోతో మాటల యుద్ధం ఉధృతమైంది. ఈ దేశాల్లో పాలన మార్పులు లక్ష్యంగా యుఎస్ ఒత్తిడి పెరుగుతోంది. కానీ పెట్రో బలంగా నిలబడ్డారు. ట్రంప్‌కు సవాల్ చేస్తున్నారు. అయితే కొలంబియా మెక్సికో పక్కనే ఉంది. అందుకే దానిని కూడా ఆక్రమించి చూస్తున్నారు. అమెరికా కోర్టుల ప్రకారం ఇవి తప్పు చేస్తున్నాయి కాబట్టి అక్కడి ప్రభుత్వాలను కూలుస్తామని ట్రంప్ అంటున్నారు. అక్రమ వలసలు, మాదకాలు కారణంగా మెక్సికోను లక్ష్యంగా చేసుకుని యుఎస్ సైనిక చర్యలు ఆలోచిస్తోంది. సరిహద్దు భద్రతకు ఇది ముఖ్యమని ట్రంప్ వాదననాటో సభ్య దేశమైన డెన్మార్క్ భూభాగం గ్రీన్‌లాండ్‌ను యుఎస్ కోరుతోంది. భద్రతా కారణాలతో ఈ డిమాండ్ ప్రపంచవ్యాప్త చర్చనీయాంశం. ఇది యుఎస్ ప్రభావాన్ని ఈ ప్రాంతంలో విస్తరించే అవకాశాన్ని కల్పిస్తుంది. ట్రంప్--మోదీ మధ్య వ్యాఖ్యలు ఉధృతమవుతున్నాయి. రష్యా నుంచి ఆయిల్ దిగుమతులు, టారిఫ్‌లు, మొక్కజొన్న వ్యాపారం విషయాల్లో యుఎస్ ఒత్తిడి పెరిగింది. షెల్ ఆయిల్ కొనుగోళ్లకు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటోంది. భారత్ మౌనంగా ఉండి స్వంత ఆస్థాను కాపాడుకుంటోంది. యుఎస్ ఆయుధాలు అమ్మకాలకు ఈ సంఘటనలు ప్రచారం చేస్తున్నాయి. మోదీ తనను బతిమాడుతున్నాడని ట్రంప్ చెప్పుకుంటున్నారు.

# నేడు స్వామి వివేకానంద జయంతి

**నరుడే నారాయణుడని, మానవసేవయే మాధవసేవ యని చాటిచెప్పిన మహోన్నత మూర్తి స్వామి వివేకానంద**

**భారతీయులకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు**



మతానికి కొత్త అర్థాన్ని, సేవకు పరమార్థాన్ని నిర్వచించి నరుడే నారాయణుడని, మానవసేవయే మాధవసేవ యని చాటిచెప్పిన మహోన్నత మూర్తి స్వామి వివేకానంద దేశ యువతకు సదా స్ఫూర్తిదాతగా నిలువాలని 1985లో భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజైన జనవరి 12ను జాతీయ యువజన దినోత్సవంగా నిర్ణయించింది. బలమే జీవనం...బలహీనతే మరణం..నువ్వు దేనినైతే ఆలోచిస్తావో ఆవిధంగానే తయారవుతావు. నిన్ను బలహీనుడిగా భావించుకుంటే చివరకు బలహీనుడివే అవుతావు..శక్తిమంతుడిగా భావించుకుంటే శక్తిమంతుడివే అవుతావు. సమస్త శక్తి నీలోనే ఉంది. దానినే విశ్వసించు, నీవు బలహీనుడవని ఎప్పుడూ తలపోయకు..ధీరుడవై నిలిచి నీలోని దివ్యత్వాన్ని ప్రకటించు...అంటూ సమస్త మానవాళిని భయం వదలి సమాజ సేవకు నడుంకట్టాలన్నారు స్వామి వివేకానంద. ఉక్కునరాలు, ఇనుపకండరాలు, వజ్రతుల్యమైన ధృడసంకల్పం, మొక్కవోని విశ్వాసం గల వందమంది యువకులు చాలు...ఈదేశాన్ని ప్రపంచంలో అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపడానికి అంటూ ఎలాంటి యువత నేడు అవసరమో వివరించారు ఆమహనీయుడు. స్వామి సంక్షిప్త జీవిత చరిత్రకలకత్తాకు చెందిన ప్రసిద్ధ న్యాయవాది విశ్వనాథ దత్తా, ఆయన సతీమణి భువనేశ్వరీదేవి దంపతులకు నలుగురు కుమార్తెలు. ఒక మగబిడ్డ కావాలని భువనేశ్వరీ దేవి శివుణ్ని ప్రార్థించింది. 1863 జనవరి 12తేదీ మకర సంక్రాంతి పర్వదినాన నరేంద్రనాథ్ జన్మించారు. ఆ శిశువే అనంతరం స్వామి వివేకానందుడిగా ప్రపంచ ప్రసిద్ధి చెందారు. చిన్నప్పుడు కొంటె పనులు చేసినా, పెంపుడు జంతువులతో ఆటలాడుతూ తల్లి చెప్పే భారత, రామాయణ ఇతిహాసాలను శ్రద్ధగా వినేవాడు. పాఠశాలలో చేరింది మొదలు కళాశాల స్థాయి వరకు ఆ బాలుడిలో అసాధారణ మేధాశక్తి, అద్భుత జ్ఞాపకశక్తిని చూసి సహవిద్యార్థులు, ఉపాధ్యాయులు సైతం ఆశ్చర్యపడేవారు. వివిధ క్రీడల్లో ప్రావీణ్యం చూపడంతోపాటు మూఢనమ్మకాలను నమ్మకుండా ధైర్యసాహసాలు ప్రదర్శించేవాడు. చిన్నప్పటినుంచే ధ్యానంపై దృష్టి నిలిపిన నరేన్ త్రాచుపాము సమీపించినా ధ్యానముద్ర వీడేవాడుకాదు. గదిలో బంధించినా నిరుపేదలను చూసి చలించి ఇంట్లో ఉన్నవన్నీ కిటికీలగుండా దానం చేసేవాడు. దేవుడంటే ఎవరు, ఎలా ఉంటాడో కనుక్కోవాలన్న తపనతో ఎంతమందిని అడిగి చూసినా ఫలితం లేకపోవడంతో దక్షణేశ్వర కాళికాలయానికి వెళ్లి శ్రీరామకృష్ణ పరమహంసను కలుసుకున్నాడు. కోరుకుంటున్న శిష్యుడు, గురువు దొరికేసరికి రామకృష్ణులవారి సంతోషానికి, శిష్యుడి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. దైవసాక్షత్కారం కోసం నిరంతర ధ్యానం చేశారు. పరివ్రాజకునిగా దేశసంచారం చేశారు. ఎన్నో క్షత్రాలు తిరిగి భారతదేశంపై పూర్తి అవగాహనకు వచ్చారు. పేద ధనిక తేడాలకు కలత చెందేవారు. కన్యాకుమారి చేరుకుని ఆమె దివ్య సమక్షన్ని అనుభూతి చెందిన స్వామిలో ఆధ్యాత్మికతతోపాటు దేశభక్తి మిళితమైంది. స్వామి ప్రసంగాలకు ముగ్ధులైన మద్రాసు ప్రజలు విరాళాలు సేకరించగా 30 ఏళ్ల వయసులో త్యాగభూమి నుంచి భోగభూమి అయిన అమెరికాకు వెళ్లారు. అక్కడ ఎన్నో కష్టాలు ఎదురైనా లెక్కచేయకుండా 1893 సెప్టెంబర్ 11న చికాగోలో ప్రారంభమైన సర్వమత మహాసభలో వివిధ మతాలకు చెందిన ప్రతినిధులు, దాదాపు 7వేల మంది శ్రోతలు ఉన్నసభలో స్వామి ప్రవేశించారు. అమెరికా సోదర సోదరీమణులారా నామతం గొప్పదంటే..కాదు కాదు నామతం గొప్పది అంటూ కొట్లాడుకుంటున్న కాలంలో కాషాయం కట్టిన ఓ సాధారణ సన్యాసిగా చికాగోలోని సర్వమత సమ్మేళనంలోకి అడుగుపెట్టి ఓ నా అమెరికా సోదర సోదరీమణులారా అంటూ ఆత్మీయ సంబోధనతో ప్రపంచదేశాలకు భారతీయ సోదరభావాన్ని, ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. ఆయన ఆత్మీయ సంబోధన విని వేలాదిమంది లేచి రెండు నిమిషాలపాటు చప్పట్లతో ఆనందానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన అనర్గళంగా చేసిన విశ్వజనీన ప్రసంగానికి మంత్రముగ్ధులయ్యారు. అంతవరకు ఎవరికీ తెలియని స్వామి అసాధారణ ధార్మిక ప్రబోధకుడిగా కీర్తిగాంచారు. చికాగో వీధుల్లో వెలసిన ఆయన చిత్రపటాలకు వందనం చేయనివారు లేరంటే అతిశయోక్తికాదు. డిసెంబర్ 16న ఆయన మాతృభూమికి ప్రయాణమవుతుండగా ఆయనను వీడలేకనే అఖండ జనం ఆయనకు వీడ్కోలు పలికారు. మాతృదేశంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది.

# ఆ ఐదుగురు ఎవరు...

- మొదటి పేజీ తరువాయి

సీఎంవో దృష్టికి తీసుకెళ్లారట. ఇది చాలదన్నట్లు..ఇటీవల ఒకరిద్దరు మహిళా జర్నలిస్ట్‌లతో కూడా ఆయన సన్నిహితంగా ఉంటూ..వాట్సప్ కాల్స్..ఇన్‌స్టాలో మెస్సేజ్‌లు పెడుతూ టీనేజర్‌గా మారిపోయారన్న గుసగుసలు విన్పిస్తున్నాయి. ఈ వ్యవహారంతో సదరు అమాత్యులవారికి ఉద్వాసన తప్పదన్న గుసగుసలు సెక్రటేరియట్లో రచ్చ రంబోలా చేస్తున్నాయి.ఇంకో సీనియర్ మంత్రిపై కూడాౌచిలిపి చేష్టలు, కరప్షన్ అలిగేషన్స్‌తో గందరగోళం నెలకొందట. సమైఖ్య రాష్ట్రంలోనే..సీనియర్ మోస్ట్ నేతగా ఉన్న ఆయనకు ఓ టైప్ ఆఫ్ డ్యాషింగ్ లీడర్‌గా పేరుంది. ఈ సదరు మంత్రితో సూటిగా మాట్లాడాలంటే..అధికారులే కాదు..తోటి లీడర్స్ కూడా జంకుతుంటారు. తన అనుకున్న వారిపై ట్రాన్స్‌ఫర్స్ గాలి సోకకుండా.. ప్రొటెక్టర్‌గా ఉంటుంటడం వెనుక ఏవో మతలబులున్నాయనే టాక్ నడుస్తోంది. అవినీతి ఆరోపణలు పెరిగిపోవడంతో ఆయనపై కూడా రిపోర్టులు రెడీ అయ్యాయని తెలుస్తోంది.ఉత్తర తెంగాణకు చెందిన మరో



సీనియర్ మహిళా మంత్రి పదవి కూడా..క్యాబినెట్ విస్తరణలో గల్లంతు అవడం పక్కా అంటున్నారు. సర్కార్ ఏర్పడిన కొత్తలో ఈ సీనియర్ మంత్రి నోటి మాటతో రేవంత్ సర్కార్‌కు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడగా..తన ఇంటి మనిషి అవినీతి వ్యవహారాన్ని వెనుకేసుకుని రావడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. అది ఇప్పటికీ విపక్షలకు అస్త్రంగా ఉంటూనే వస్తోంది. ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఆ మహిళా మంత్రిని క్యాబినెట్ నుంచి తప్పిస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీంతో సదరు మహిళా మంత్రికి విస్తరణ మాట వింటే చాలు కంటి మీద కునుకు రావడం లేదట.ఐదుగురు మంత్రులకు ఉద్వాసన పలికితే..అప్పుడు కేబినెట్ లో ఖాళీ బెర్తుల సంఖ్య ఆరుకు చేరనుంది. అటు అజారుద్దీన్ స్థానం కూడా ఊగిసలాటలోనే ఉండటంతో కేబినెట్ లో బెర్తుల కోసం దాదాపు డజన్ మంది కాపు కాసుకుని కూర్చున్నారట. ఇప్పటికే ఈ లిస్ట్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ విజయశాంతి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వీరితో పాటు తొలిసారి ఎన్నికై అసెంబ్లీ లోపలా, బయట.. ఫైర్ బ్రాండ్ లీడర్లుగా ఎస్టాబ్లిష్ అవుతున్న మరికొందరు యువ ఎమ్మెల్యేలకు కూడా అదృష్టం కలిసి రావచ్చని టాక్ నడుస్తోంది.

# కాంగ్రెస్ గూటికేనా...

- మొదటి పేజీ తరువాయి

ఆసక్తికరమైన ప్రచారం విలీనం చుట్టూ తిరుగుతోంది. వైఎస్ జగన్ సోదరి షర్మిల మొదట 'వైఎస్ఆర్టీపీ' పేరుతో పార్టీ పెట్టి, ఆ తర్వాత దాన్ని కాంగ్రెస్ లో విలీనం చేసి, ఇప్పుడు పీసీసీ చీఫ్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు కవిత కూడా అదే బాటలో నడవబోతున్నారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి.రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. కవిత నేరుగా కాంగ్రెస్ లో చేరడం కంటే, జాగృతిని పార్టీగా మార్చి, ప్రజల్లోకి వెళ్లాక, ఎన్నికల సమయానికి కాంగ్రెస్ లో విలీనం చేయడం వ్యూహాత్మకంగా మంచిదనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల అటు సొంత బలం నిరూపించుకోవడంతో పాటు, ఇటు కాంగ్రెస్ హైకమాండ్ వద్ద బార్గేనింగ్ పవర్ పెరుగుతుందన్నది అంచనా.ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్



రెడ్డి రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. కవిత కాంగ్రెస్ లోకి రావచ్చంటూ ఆయన చేసిన ప్రకటన.. తెరవెనుక జరుగుతున్న మంత్రాంగం బయటపడేలా చేసింది. బీఆర్ఎస్ ను, ముఖ్యంగా కేసీఆర్ కుటుంబాన్ని దెబ్బకొట్టడానికి కాంగ్రెస్ పార్టీ కవితను ఒక 'బ్రహ్మాస్త్రం'లా వాడుకోవాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. కేసీఆర్ కుమార్తెనే కాంగ్రెస్ గూటికి చేరితే.. అది బీఆర్ఎస్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడమే కాక, ప్రజల్లో ఆ పార్టీ విశ్వసనీయతను పూర్తిగా దెబ్బతీస్తుంది.మొత్తానికి కవిత రాజీనామా ఎపిసోడ్ కేవలం ఒక పదవికి సంబంధించిన విషయం కాదు. ఇది తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసే ఒక భారీ ఆపరేషన్ కు నాందిగా కనిపిస్తోంది. రానున్న రోజుల్లో జాగృతి యాక్టివిటీ పెరగడం, బీఆర్ఎస్ పై కవిత విమర్శల దాడి తీవ్రతరం కావడం ఖాయంగా కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి ఈ రాజకీయ చదరంగంలో కవిత వేసే ఎత్తులు, దానికి కాంగ్రెస్ అందించే సహకారం.. బీఆర్ఎస్ ఉనికికే ప్రమాదంగా మారే అవకాశాలను కొట్టిపారేయలేం

## మహిళా అధికారులను మానసికంగా

# ఇబ్బంది పెట్టడం సరికాదు

- మొదటి పేజీ తరువాయి

బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు.

**సినిమా టికెట్ల ధరల పెంపుపై..**

సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు.

**అవసరమైతే హెలికాప్టర్‌లో తరలిస్తాం..**

సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బాటిల్ నెక్ ప్లేస్ ఉన్న వద్ద జామ్ ఎక్కువ అవుతోందన్నారు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఈరోజు నుంచి ట్రాఫిక్ జామ్ ఉంటుందని.. రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్ ఛార్జీ లేకుండా గేట్ ఎత్తేయాలని చెప్పామని అన్నారు. ప్రత్యామ్నాయ రూట్స్‌లో ప్రయాణికులు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక



అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ కోసం ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదం జరిగితే అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రేమాయణం కథనాలపై

# ఐఏఎస్ అధికారుల ఆగ్రహం...

**హైదరాబాద్, జనవరి 10:** తెలంగాణ రాజకీయాల్లో, అధికార వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్న ఓ టీవీ వార్తా కథనంపై అటు ఐఏఎస్ అధికారుల సంఘం, ఇటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా స్పందించారు. ఒక రాష్ట్ర మంత్రికి , ఒక మహిళా ఐఏఎస్ అధికారికి మధ్య ప్రేమాయణం సాగుతోందంటూ ప్రముఖ వార్తా సంస్థ ప్రసారం చేసిన కథనంపై తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం తీవ్రస్థాయిలో మండిపడింది. ఈ మేరకు సంఘం ఒక బహిరంగ లేఖను విడుదల చేస్తూ, సదరు వార్తా సంస్థ యాజమాన్యం తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఎంతో కష్టపడి సివిల్ సర్వీసెస్‌కు ఎంపికైన మహిళా అధికారుల పట్ల ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని, ఇది అత్యంత గర్హనీయమని సంఘం పేర్కొంది.మంత్రి సిఫార్సుతోనే సదరు మహిళా అధికారికి ప్రత్యేక పోస్టింగ్‌లు లభించాయన్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఐఏఎస్ అధికారుల సంఘం స్పష్టం చేసింది. అధికారుల బదిలీలు మరియు పోస్టింగ్‌లు పూర్తిగా పరిపాలనాపరమైన నిర్ణయాలని, వాటికి వ్యక్తిగత సంబంధాలను ఆపాదించడం జర్నలిజం నైతికతకే విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేసింది. నైతికత లేని ఇలాంటి జర్నలిజం వల్ల సివిల్ సర్వెంట్లకు మరియు సమాజానికి చెడ్డ పేరు వస్తుందని, వెంటనే ఆ కథనాన్ని వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని ఆ చానల్ యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది. లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఆరోపణలు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కూడా ఇబ్బంది పెట్టాయి. ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. నన్ను ఏమైనా అనండి, నాపై రాజకీయ విమర్శలు చేయండి.. కానీ ఒక మహిళా అధికారిని ఈ వివాదంలోకి లాగి ఆమె పరువు తీయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఐఏఎస్ అధికారులను బదిలీ చేసే అధికారం కేవలం ముఖ్యమంత్రికి మాత్రమే ఉంటుందని గుర్తు చేస్తూ, తన కొడుకుని కోల్పోయిన బాధలో ఉన్న తనను , తన కుటుంబాన్ని ఇలాంటి అసత్య కథనాలతో మరింత వేదనకు గురిచేయవద్దని ఆవేదన వ్యక్తం చేశారుతెలంగాణ ఉద్యమం కోసం మంత్రి పదవినే త్యాగం చేసిన చరిత్ర తనదని, అద్దె ఇంట్లో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న తనపై ఇలాంటి నీచమైన ఆరోపణలు చేయడం దురదృష్టకరమని కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయాను.. ఇప్పటికైనా ఇలాంటి రాతలు ఆపండి, పైన దేవుడు ఉన్నాడు అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ఈ వివాదం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది.

**వైరల్ కథనాలపై చర్యలు తప్పవు**

తెలంగాణలోని పలువురు ఐఏఎస్‌లపై వస్తున్న వార్తలను ఐఏఎస్‌ల అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. నిరాధారమైన వాటిని ప్రసారం చేయడం సరికాదని దీని వల్ల అధికారుల ఆత్మ గౌరవానికి భంగం వాటిల్లుతుందని అభిప్రాయపడింది. మహిళా అధికారుల పోస్టింగ్స్, వారి వ్యక్తిగత జీవితాలపై వస్తున్న కథనాలను పూర్తిగా ఖండిస్తున్నట్టు పేర్కొంది. ఇలాంటి వాటిని ప్రసారం చేసినవారిపై, సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం సర్క్యులేట్ అవుతున్న వాటిని తొలగించాలని డిమాండ్ చేసింది. తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణారావు, కార్యదర్శి జయేష్ రంజన్ పేరుతో ఓ ప్రకటన విడుదలైంది. ఇందులో చాలా అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ఐఏఎస్ అధికారులను టార్గెట్ చేస్తూ వస్తున్న వార్తలు తీవ్రంగా బాధిస్తున్నాయని వెల్లడించారు. అధికారుల వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా చేస్తున్న తప్పుడు ప్రసారం కారణంగా ప్రజల్లో చులకనభావన ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అధికారుల పని తీరుపై కూడా ప్రభావం చూపుతుందనే ఆందోళన ఈ ప్రెస్‌నోట్‌లో కనిపిస్తోంది. మహిళా అధికారులను కావాలనే టార్గెట్ చేస్తున్నట్టు అనిపిస్తోందని ఇది మంచిది కాదని హితవుపలికారు. తమ విధి నిర్వాహణలో చాలా నిబద్ధతో పని చేస్తున్నారని ప్రజలకు మేలు చేయాలని ఆలోచనతో ఉన్నారని స్పష్టం చేశారు. అలాంటి వారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ వార్తలు రాయడం , వార్టి పోస్టింగ్స్‌పై అపోహలు సృష్టించడం సరికాదన్నారు. ఇలాంటి వ్యక్తిగత ఉల్లంఘన కిందికి వస్తాయని హెచ్చరించారు. ఇందులో మహిళలను కించపరిచేలా నెరేషన్ ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటివి రాసేటప్పుడు వారి వాదన కూడా వినకుండానే ఇష్టం వచ్చినట్టు ప్రసారం చేస్తున్నారని దీన్ని అసోషియేషన్ ఖండిస్తుందని అన్నారు. ఇలాంటివి తప్పుడు వార్తల ప్రసారం చేయడం, వాటిని వైరల్ చేయడం వల్ల సమాజానికి తప్పుడు సంకేతాలు వెళ్తాయని అసోసియేషన్ అభిప్రాయపడింది. అందుకే వెంటనే వాటిని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. ఇప్పుడు ఈ కంటెంట్‌ను ప్రసారం చేసిన వారిపై, వైరల్ చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. న్యాయపోరాటం చేస్తామని అన్నారు. భవిష్యత్‌లో కూడా ఇలాంటివి ప్రసారం చేసిన వాళ్లు షేర్ చేసిన వాళ్లకు న్యాయపరమైన చిక్కులు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.

# వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు...

- మొదటి పేజీ తరువాయి

ఆర్థిక సదస్సు వేదికగా రాష్ట్రానికి లభించిన పెట్టుబడి హామీలు, ప్రతిపాదనల పురోగతితో పాటు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2025లో ఆకర్షించిన పెట్టుబడులు ఇప్పటివరకు ఏ స్థాయిలో అమలయ్యాయనే అంశాలను ముఖ్యమంత్రి సమీక్షించారు. పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణకు ఇప్పటికే ఉన్న బలాలు, సామర్థ్యాలను మరింతగా వినియోగించుకొని, మూడంచెల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసేలా రూపొందించిన క్యూర్, ప్యూర్, రేర్ ప్రణాళికలను తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్ వేదికగా ప్రపంచానికి వివరిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. "స్పిరిట్ ఆఫ్ డైలాగు అనే థీమ్తో వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2026 సమ్మిట్ జనవరి 19 నుంచి 23 వరకు దావోస్లో జరగనుంది. గతంలో పెట్టుబడిదారులతో చేసుకున్న ఒప్పందాలను పునఃసమీక్షించి, వాటి అమలుపై నిరంతర ఫాలోఅప్ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇన్వెస్ట్మెంట్ గ్రౌండింగ్లో ఏవైనా పెండింగ్ సమస్యలు లేదా అడ్డంకులు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు.తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్లో పొందుపరిచిన ఆర్థిక వృద్ధి ప్రణాళికలు, ప్రతిపాదనలను ప్రపంచ దేశాల పెట్టుబడిదారులకు సమర్థవంతంగా చేరవేసేందుకు తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్లో విస్తృత స్థాయి సమావేశాలు, చర్చలు నిర్వహించనుంది.

## తిట్ల దండకంలో తండ్రినే
## మించిపోతున్న కేటీఆర్?

- మొదటి పేజీ తరువాయి



ఇప్పుడు ఆయననే మించిపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ వాడిన భాష ఒక ఆయుధంగా పనిచేసింది. సమైక్య పాలకులను ఉద్దేశించి ఆయన వాడిన పిచ్చోళ్లు, దెబ్బకు దెయ్యం వదులుతది వంటి పదాలు అప్పట్లో ఉద్యమకారుల్లో ఉత్సాహాన్ని నింపాయి. అయితే, అధికారం వచ్చాక కూడా అదే ధోరణి కొనసాగడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. చివరకు 2024 ఎన్నికల సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం కూడా కేసీఆర్ వాడిన అన్ పార్లమెంటరీ భాషపై సీరియస్ అయ్యి నోటీసులు ఇచ్చిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనకు చెక్ పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, అదే భాషా యుద్ధాన్ని కొనసాగిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా గానీ, బహిరంగ సభల్లో గానీ బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడుతున్నారు. 2025 డిసెంబర్ నాటి అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ రెడ్డి వాడిన కొన్ని పదాలు సభ్య సమాజాన్ని విస్మయానికి గురిచేశాయి. అలాగే సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేసేవారిని బట్టలు ఊడదీసి పరేడ్ చేస్తాం అనడం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఒక ముఖ్యమంత్రికి తగదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.విదేశాల్లో చదువుకుని, కార్పొరేట్ శైలిలో రాజకీయాలు చేస్తారని పేరున్న కేటీఆర్.. ఓటమి తర్వాత పూర్తిస్థాయిలో రూటు మార్చారు. రేవంత్ రెడ్డి విమర్శలకు కౌంటర్ ఇచ్చే క్రమంలో ఆయన కూడా సంయమనం కోల్పోతున్నారు. తాజాగా ఖమ్మంలో కేటీఆర్ వాడిన పదజాలం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలను కేటీఆర్ అసభ్యపదజాలంతో దూషించారు. రేవంత్ రెడ్డిని గూండాగిరి చేస్తున్నారని విమర్శిస్తూనే, కేటీఆర్ కూడా అదే స్థాయి పదజాలంతో విరుచుకుపడుతున్నారు. ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తూ వ్యక్తిగత దూషణలకు దిగడం కేటీఆర్ ఇమేజ్‌కు డ్యామేజ్ కలిగిస్తోందనే వాదన వినిపిస్తోంది.రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజం. కానీ, అవి లక్ష్మణ రేఖను దాటకూడదు. "రేవంత్ తిడుతున్నారు కాబట్టి మేము కూడా తిడతాం" అని బీఆర్ఎస్ సమర్థించుకోవడంఆ పార్టీ నైతికతను దెబ్బతీస్తుంది. కేటీఆర్ లాంటి విద్యావంతుడైన నాయకుడు ఈ తిట్ల సంస్కృతికి చరమగీతం పాడి, ఒక కొత్త తరహా రాజకీయాలకు నాంది పలకాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో, అధికార-ప్రతిపక్షల మధ్య జరుగుతున్న ఈ బూతుల యుద్ధంలో అసలైన ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంది. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు. వారు నేతల నోటి వెంట తిట్లు కాదు.. తమ సమస్యలకు పరిష్కారాలు కోరుకుంటున్నారు. ఈ నిజాన్ని నాయకులు ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది.

# మీడియా సంస్థలు అలా చేయడం సరికాదు

- మొదటి పేజీ తరువాయి

దేవుడిని లాగడం మంచిది కాదని హితవు పలికారు. ఓట్ల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదని చెప్పుకొచ్చారు మహేశ్ కుమార్ గౌడ్.

**శ్వేతపత్రం విడుదల చేయాలి..**

'కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణా యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలి. మేం రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తాం. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్‌రావు బాధపడుతున్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తాం, పంచాయతీ ఎన్నికల్లో 70 శాతం స్థానాలు గెలిచాం. కంటోన్‌మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచాం. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోంది. పేర్లు మార్చడం వల్ల ప్రజలకు వచ్చేదేమీ లేదు. పేర్ల మార్పునకు ముందు ఆయా జిల్లాలకు ఏమేం చేశారో చెప్పాలి. ప్రజల దృష్టి మళ్లించేందుకే పేరు మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారు' అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# రష్..రష్ గా బస్టాండ్లు, రైల్వేస్టేషన్

- మొదటి పేజీ తరువాయి



అదనంగా ట్రైన్స్ కలిపి మొత్తంగా 800లకుపైగా ట్రైన్స్‌ను నడుపుతోంది. వీటిలో కేవలం సంక్రాంతికి వెళ్లే వారి కోసమే 150కిపైగా ట్రైన్స్ రన్ చేస్తోంది. ఎన్ని ట్రైన్స్ నడుపుతున్నా ఊరికి వెళ్లే ప్రయాణికులకు మాత్రమే సీట్లు లభించడం లేదు. ఆన్‌లైన్‌లో రిజర్వేషన్లు పెట్టిన క్షణాల్లోనే ఫుల్ అవుతన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బెంగాల్, కర్ణాటక వెళ్లే ట్రైన్స్ కిటకిటలాడుతున్నాయి. ట్రైన్స్ ఏర్పాటు చేయడమే కాకుండా రైల్వేస్టేషన్లఅబశ్రీశ్రీపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషిన్లు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీనికి తోడు ఆన్‌లైన్‌లో కూడా సాధారణ టికెట్ తీసుకునే ఫెసిలిటీ తీసుకొచ్చింది రైల్వే శాఖ. వీటిపై రాయితీ కూడా ఇస్తోంది.ట్రైన్స్‌లో టికెట్ దొరకని వారు బస్‌లవైపు చూస్తున్నారు. అందుకే రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన రోడ్ రవాణా సంస్థలు ప్రత్యేక బస్‌లను ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్‌తో పోల్చుకుంటే తెలంగాణ ఎక్కువ స్పెషల్ బస్‌లను వేసింది. వాటికి స్పెషల్ ప్రైస్ పెట్టింది. ఆంధ్రప్రదేశ్ మాత్రం రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాలకు ప్రత్యేక సర్వీస్‌లు నడుపుతోంది. గతంతో పోల్చుకుంటే ఈసారి ప్రత్యేక సర్వీస్‌లు ఎక్కువగా లేకపోవడంతో జనాలకు ప్రైవేటు ఆపరేటర్లు దిక్కు అయ్యారు. సంక్రాంతి రద్దీని దృష్టిలో పెట్టుకొని సాధారణ ఛార్జీలే వసూలు చేయాలని ప్రైవేటు ఆపరేటర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయినా సరే ప్రైవేటు ఆపరేటర్లు మాత్రం ఇష్టం వచ్చిన ధరలకు టికెట్లు అమ్ముతున్నారు. రద్దీకి తగ్గట్టుగా అప్పటికప్పుడు రేట్లు ఫిక్స్ చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో రేటు తక్కువగా కనిపిస్తున్నా ఖాళీలు లేవన్నట్టు చూపిస్తున్నారు. సరే నేరుగా ఏదైనా బస్ దొరుకుతుందేమో అని చూస్తే అక్కడ కూడా భారీగా టికెట్ రేట్లు పెంచి అమ్ముతున్నారు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ప్రయత్నించి విఫలమైన మరికొందరు లాంగ్ డ్రైవ్ లాంటి యాప్ సహాయాన్ని తీసుకుంటున్నారు. అందులో వారం రోజులకు కార్లను బుక్ చేసుకుంటున్నారు. మరికొందరు షేరింగ్ ఫెసిలిటీ ఉందమో అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇలా ఏదో రకంగా ఊరుకు చేరిపోవాలని పండగను ఆనందంగా జరుపుకోవాలని చూస్తున్నారు.

వార్తాతరంగాలు

ఆదివారం 11 జనవరి 2026

## పంజాగుట్ట దుర్గ భవాని ఆలయంలో కేంద్రమంత్రి బండి పూజలు



**హైదరాబాద్:** హైదరాబాద్ పంజాగుట్టలోని శ్రీ దుర్గ భవాని దేవాలయంలో కొలువైన పరమ శివుడికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమరా? ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహాశివుడి 12 జ్యోతిర్లింగ క్షత్రాల్లో మొట్టమొదటిదైన గుజరాత్ సోమ్ నాథ్ పై దాడి జరిగి ఈ ఏడు వెయ్యేళ్లు అవుతుంది. వెయ్యేళ్లుగా అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్న ఈ మహిమాన్విత క్షత్రం భారత అధ్యాత్మికత, నాగరికత, వారసత్వ వైభవోపేతానికి సజీవ సాక్షగా నిలబడింది. అంతేకాదు, ఈ ఆలయ పునర్నిర్మాణం జరిగి ఈ ఏడాది 75 సంవత్సరాలు అవుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ ఏడాదిని 'సోమనాథ్ స్వాభిమాన పర్వం'గా ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి పూజలు నిర్వహించారు.

## స్మశాన సుందరీకరణ పనులు కలగానే మిగిలేనా?

**చస్తే పూడ్చడానికి, కాల్చడానికి స్థలం లేదు నడవాలంటే రోడ్డు లేదు**

**నిజాం చెరువు ట్యాంక్ బండ్ కలగానే మిగిలేనా ?**




**మహబూబాబాద్:** జీవించి ఉన్నప్పుడు ప్రజలు చెల్లించే పన్నులు ప్రభుత్వానికి కావాలి కానీ మరణించిన ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం ఉండే విధంగా పూడ్చడానికి కాల్చడానికి కిలోమీటర్ల దూరం చూసినా స్థలం కూడా ఉండని దుస్థితి మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. మహబూబాబాద్ పట్టణంలో బస్టాండ్ సమీపంలో ఉన్న నిజాం చెరువు (నీలం చెరువు) శిఖం భూములలో తరతరాల నుండి వస్తున్న స్మశాన వాటిక మరియు ప్రజల అవసరాల నిమిత్తం కేటాయించిన నిజాం చెరువు ప్రక్కన నుండి బస్టాండ్ రైల్వే గేట్ కలిపే నెక్లెస్ రోడ్డు హైకోర్టు వెడల్పు తగ్గిస్తూ రిజిస్ట్రేషన్ భూములు కలిగిన వారికి ఇచ్చిన తీర్పు తో నెక్లెస్ రోడ్డు నిర్మాణం జరిగి సంవత్సరములు గడుస్తున్నా ప్రజలు వినియోగించుకోకుండా కొందరు భూ కబ్జాదారులు రెవిన్యూ రిజిస్ట్రేషన్ సంబంధిత అధికారులను తైలాలతో మచ్చిక చేసుకుని సుమారుగా 100 సంవత్సరం ల నుండి ఆస్తులు కనిపించే విధముగా నకిలీ పత్రాలు సృష్టించి నిజాం చెరువు రెండు భాగాలను వేరు చేసే విధముగా ప్రయాణించే నక్లెస్ రోడ్డు రాకపోకలను నిలిపివేసి తరతరాల నుండి స్మశాన వాటిక వినియోగంలో ఉన్న నిజాం చెరువు లోతట్టు ప్రాంతాన్ని కొందరు కబ్జాదారులు ప్లాట్స్ గా మార్చి అమ్మకం అమ్మడం జరుగుతుంది. మహబూబాబాద్ జిల్లా మొత్తం ఇదే పరిస్థితి, పట్టణంలో ప్రజలందరికీ అందుబాటు దూరంలో ఉన్న నిజాం చెరువు స్మశాన వాటిక, స్థానిక ప్రజలు అన్ని కుల మతస్తులు వినియోగించుకునే స్మశాన వాటికను పునరుద్ధరించి స్మశాన వాటిక సుందరీ కరణ పనులలో భాగంగా వేచి ఉండేందుకు షెడ్లు, దినకర్మలకు గదులు, నిద్రించే స్థలాలు, నీటి సరఫరా గదులు, విద్యుత్, భద్రత సిబ్బంది, ఎలక్ట్రానికల్ దహన కేంద్రం అమర్చి ప్రజలందరికీ స్మశాన వాటిక వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలందరూ అధికారులందరికీ విజ్ఞప్తిని తెలియపరుస్తూ, గతంలో నుండి ప్రభుత్వాలు స్మశాన వాటికల సుందరి కరుణ పనులకు కేటాయించి విడుదల చేసిన నిధులు స్థానిక అధికారులు కాసులకు కకృతులు పడుతూ వాటిని దుర్వినియోగపరిచారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తూ జిల్లా అధికార యంత్రాంగం ఆ యొక్క నిధుల జాబితా పున పరిశీలన చేసి స్మశాన వాటికల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని కోరుతూ,

## హైదరాబాద్-విజయవాడ మధ్య మరో 10 సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్..




**సికింద్రాబాద్, జనవరి 10:** ఈ ఏడాది (2026) సంక్రాంతి రద్దీ దృష్ట్యా సౌత్ సెంట్రల్ రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లు నడపనుంది. హైదరాబాద్-విజయవాడ మధ్య మరో 10 సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ వివరాలను దక్షిణ మధ్య రైల్వే కొంచెంసేపటి క్రితం ప్రకటించింది. ఛైర్ కార్, జనరల్ బోగీలతో నడిచే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఛైర్ కార్ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు. రిజర్వేషన్ చేసుకోని వారి కోసం రైలులో సగానికి పైగా జనరల్ బోగీల ఏర్పాటు చేయడం విశేషం. పండగకు ముందు, తర్వాతి రోజుల్లో ఈ ప్రత్యేక రైళ్లు వివిధ మార్గాల్లో రాకపోకలు సాగిస్తాయి.

**సంక్రాంతి ప్రత్యేక రైళ్ల వివరాలు:**

ఈనెల 11, 12, 13, 18, 19 తేదీల్లో ఉదయం 6.10 గంటలకు హైదరాబాద్ నుంచి విజయవాడకు సంక్రాంతి ప్రత్యేక రైళ్లుఈనెల 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2.40 గంటలకు విజయవాడ నుంచి హైదరాబాద్‌కు సంక్రాంతి ప్రత్యేక రైళుసంక్రాంతి పండుగ వేళ ఇప్పటికే నడుస్తున్న 150కిపైగా అదనపు ట్రైన్స్‌కు ఇవి అదనం. అయితే, ఇవాళ ప్రకటించిన ప్రత్యేక రైళ్లు.. కేవలం విజయవాడ వరకు మాత్రమే నడుపుతున్నారు. ఇప్పటికే నడుస్తున్న సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ మాత్రం నర్సాపురం, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, మచిలీపట్నం, నాందేడ్ వరకూ నడుస్తున్నాయి. ప్రత్యేక రైళ్ల నిర్వహణ విషయంలోనూ దక్షిణ మధ్య రైల్వే శాఖ జాగ్రత్తలు తీసుకుంది. చాలా ట్రైన్స్‌ను చర్లపల్లి నుంచి బయల్దేరేలా షెడ్యూల్ చేసింది. దీంతో పునర్నిర్మాణంలో ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌పై భారం పడకుండా జాగ్రత్త పడింది. ఒక్క చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచే కాకుండా కొన్ని రైళ్లు బేగంపేట్, హైటెక్ సిటీ, లింగంపల్లి నుంచీ ఎక్కేలా ప్లాన్ చేసింది. ఇదిలా ఉంటే, సంక్రాంతి పండుగను ఆనందంగా తమ సొంత ఊర్లలో జరుపుకునేందుకు నగరవాసులు భారీ సంఖ్యలో పల్లెలకు క్యూకడుతున్నారు. దీంతో టోల్ ప్లాజాలు, విజయవాడ వైపు వెళ్లే రోడ్లు ట్రాఫిక్ తో కిటకిటలాడుతున్నాయి.

# కమలం వైపు.. ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు

**నల్గొండ, జనవరి 10:** రాబోయే ఎన్నికల వరకు మరింత బలపడి అధికారంలోకి రావాలని కలలు కంటున్న కమలనాథులు..దక్షిణ తెలంగాణలో పేరున్న నేతలను పార్టీలో చేర్చుకోవాలని భావిస్తున్నారట. ఇందులో భాగంగా నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఫోకస్ పెట్టిందట బీజేపీ. ఆ ఇద్దరు కూడా గతంలో బీజేపీలో పనిచేసిన ఎమ్మెల్యేలే అంటూ గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయ్. ఉత్తర తెలంగాణలో బీజేపీ స్ట్రాంగ్‌గా ఉంది. నార్త్ తెలంగాణలో మూడు ఎంపీ సీట్లు, ఏడు ఎమ్మెల్యే సీట్లు గెలుచుకున్న కమలనాథులు..గ్రాడ్యుయేషన్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్నారు. మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లోనూ ఉత్తర తెలంగాణలో గతం కంటే ఎక్కువ స్థానాలే గెలుచుకున్నారు. దక్షిణ తెలంగాణలో ఒకరిద్దరు మినహా.. బీజేపీకి పెద్దగా పట్టున్న లీడర్లు లేరన్న అభిప్రాయం ఉంది. పైగా క్యాడర్ కూడా స్ట్రాంగ్ లేదని భావిస్తున్నారట. ఈ క్రమంలో దక్షిణ తెలంగాణలో కాస్త పేరున్న, ప్రజాబలం ఉన్న లీడర్లను..చేర్చుకుంటే..రాబోయే ఎన్నికల్లో సత్తా చాటొచ్చని ప్లాన్ చేస్తున్నారట. తెలంగాణలో అధికారంలోకి రావాలంటే..దక్షిణ తెలంగాణ జిల్లాలైన నల్లగొండ,



మహబూబ్‌నగర్‌లో కూడా బలపడాలని లెక్కలు వేసుకుంటున్నారట కాషాయ నేతలు. ఈ క్రమంలో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఫోకస్ పెట్టారట బీజేపీ లీడర్లు. దక్షిణ తెలంగాణకు చెందిన ఇద్దరు శాసనసభ్యులు..బీజేపీ స్టేట్ లీడర్లతో టచ్‌లో ఉంటున్నారట. నల్లగొండకు చెందిన ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే, పాలమూరుకు చెందిన మరో హస్తం పార్టీ ఎమ్మెల్యే..కొన్ని రోజులుగా వాళ్ల సొంత పార్టీ పెద్దలపై అసంతృప్తిగా ఉన్నారట. అడిగిన పనులు చేసి పెట్టడం లేదని..కోరుకున్న పదవులు ఇవ్వట్లేదని నిరుత్సాహంగా ఉన్నారట. ఈ క్రమంలోనే వాళ్లు అప్పుడప్పుడు సొంత పార్టీపై, సీఎం రేవంత్‌పై అసంతృప్తి గళం వినిపిస్తున్నారట. అలా కాంగ్రెస్ పార్టీలో కంఫర్ట్‌గా లేని ఆ ఇద్దరు ఎమ్మెల్యేలపైన కన్నేసిన కమలనాథులు తమవైపు తిప్పుకునే పనిలో పడ్డారట. హైదరాబాద్ జంట నగరాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఓ బీజేపీ ఎంపీ.. దక్షిణ తెలంగాణకు చెందిన మరో బీజేపీ మహిళా నాయకురాలు.. ఆ ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు టచ్‌లోకి వెళ్లినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. హస్తం పార్టీలో అసంతృప్తిగా ఉన్న ఆ ఇద్దరు ఎమ్మెల్యేలతో.. తమకు ఉన్న సాన్నిహిత్యం, పరిచయాలతో కమలం గూటికి చేర్చే ప్రయత్నం చేస్తున్నారట. అయితే బీజేపీలోకి ఎవరైనా వస్తే పార్టీ సంప్రదాయం ప్రకారం వారు పార్టీతో పాటు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రావాల్సి ఉంటుందని గుర్తు చేస్తున్నారు కొందరు బీజేపీ లీడర్లు. దీంతో సరైన సమయంలో ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు సరైన నిర్ణయం తీసుకుంటారన్న టాక్ వినిపిస్తోంది. ఒకవేళ ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నది నిజమే అయితే..వాళ్లు కమలం గూటికి రావాలనుకుంటే మాత్రం..రాష్ట్రంలో పొలిటికల్ సినారియో మారిపోవడం ఖాయమన్న చర్చ జరుగుతోంది.

# మంత్రుల ప్రేమ వ్యవహారం...

**హైదరాబాద్, జనవరి 10:** 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అలాగని జనాలు వన్ సైడ్ విక్టరీని కాంగ్రెస్ పార్టీకి అందించలేదు. గులాబీ పార్టీ బలమైన ప్రతిపక్షంగా ఇప్పటికీ ఉంది. పార్లమెంటు ఎన్నికల్లో 0 సీట్లు వచ్చినప్పటికీ.. సర్పంచ్ ఎన్నికలలో సత్తా చూపించలేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం కాంగ్రెస్ పార్టీ గులాబీ పార్టీ కంటే అత్యంత బలంగా ఉంది. వాస్తవానికి ఈ విషయంలో రేవంత్ రెడ్డి ఒక విఫల ముఖ్యమంత్రి. ఇక మిగతా మంత్రుల సంగతి గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. నేటి కాలంలో సోషల్ మీడియాలో వచ్చే ప్రతి ఆరోపణకు అధికార పార్టీ నుంచి కౌంటర్ ఉండాల్సిందే. అవసరమైతే ఆ కౌంటర్ చాలా సాలిడ్ గా ఉండాలి. దీనికోసం అనేక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. ప్రభుత్వం నుంచి అమలవుతున్న పథకాలను పకడ్బందీగా ప్రచారం చేసుకోవాలి. అదే సమయంలో గులాబీ పార్టీ చేసే విష ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి. కానీ ఇది అధికార కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చేతకావడం లేదు. పైగా ఆ పార్టీ సోషల్ మీడియా వింగ్ అత్యంత దారుణమైన ప్రదర్శన చేస్తోంది. కౌంటర్ ఇవ్వడం కాదు కదా కనీసం.. తనను తాను కాపాడుకోవడం కూడా ఆ పార్టీకి, ఆ ఆ పార్టీ సోషల్ మీడియాకు ఏమాత్రం చేతకావడం లేదు. తాజాగా గులాబీ



పార్టీ అనుకూల సోషల్ మీడియా తెలంగాణ మంత్రుల మీద విష ప్రచారం మొదలుపెట్టింది. ఏకంగా ఆ మంత్రులు తమ స్థాయిని మర్చిపోయి, తమ వయసును మర్చిపోయి ప్రేమ వ్యవహారాలు సాగిస్తున్నారని బాంబు పేల్చింది. ఇటీవల సెక్రటేరియట్లో ఓ అధికారి షాడో గా వ్యవహరిస్తున్నారని..పై స్థాయిలో అండదండలు ఉండడంతో క్యాబినెట్ స్థాయిలో ప్రోటోకాల్ ఇస్తున్నామని చెబుతున్నారని రాజ్ టీవీ ఒక సంచలన కథనాన్ని ప్రసారం చేసింది. దానిని మర్చిపోకముందే ఎన్టీవీ నల్గొండకు సంబంధించిన ఓ మంత్రికి వ్యవహారాన్ని కథనం రూపంలో ప్రసారం చేసింది. నల్గొండ జిల్లా చెందిన ఓ మంత్రి.. ఓ కలెక్టర్ విషయంలో పిచ్చిపిచ్చిగా ప్రవర్తించారని.. ఆమెతో ప్రేమ వ్యవహారం కూడా సాగించారని.. ఎన్టీవీ ఆ కథనంలో ప్రసారం చేసింది. అయితే ఆ ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి ఆ కలెక్టర్ ను ప్రభుత్వం బదిలీ చేయించిందని ఎన్ టీవీ ప్రసారం చేసిన కథనంలో పేర్కొంది. రాజ్ టీవీ, ఎన్ టివి ప్రసారం చేసిన కథనాలను గులాబీ పార్టీ సోషల్ మీడియా తనకు అనుకూలంగా మార్చుకుంది. ఈ కథనాలకు కాస్త మసాలా జోడించి ఆ పార్టీ సోషల్ మీడియా అడ్డగోలుగా ప్రచారం చేయడం మొదలుపెట్టింది. తెలంగాణ రాష్ట్రంలో మంత్రులు ప్రేమ వ్యవహారాలలో మునిగి తేలుతున్నారని.. ఏకంగా సెక్రటేరియట్లో ఓ అధికారి తనకు పై స్థాయి అండ ఉందని ప్రచారం చేసుకుంటున్నారని.. అందువల్లే అధికారులు ఆమెకు క్యాబినెట్ స్థాయి ప్రోటోకాల్ ఇస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మరోవైపు కరీంనగర్ జిల్లాకు చెందిన ఓ మంత్రి మహిళా అధికారులను వేధిస్తున్నారని.. కనీసం సీనియర్ మహిళా విలేకరులను కూడా వదిలిపెట్టడం లేదని.. ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో వాస్తవాలు ఎలా ఉన్నప్పటికీ గులాబీ పార్టీ సోషల్ మీడియా మాత్రం విపరీతంగా ప్రచారం మొదలుపెట్టింది. మరి దీనికి కాంగ్రెస్ పార్టీ ఎలాంటి కౌంటర్ ఇస్తుంది అనే ప్రశ్నకు ఇప్పుడు సమాధానం లభించాల్సి ఉంది.

## ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలి....

**సీసీటీవీ కెమెరాల పనితీరును తప్పనిసరిగా పరిశీలించాలి**

**ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**గోదావరిఖని:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన ప్రజలు పండుగలు, సెలవులు, వివాహాలు తదితర సందర్భాల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, చోరీలు మరియు ఇతర నేరాలు జరగకుండా స్వీయ రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో సూచించారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు, గేట్లు సక్రమంగా మూసి ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పూర్తిగా పరిశీలించుకోవాలని తెలిపారు. అలాగే ఇళ్లలో లేదా ఇంటి పరిసర ప్రాంతాల్లో అమర్చిన సీసీటీవీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా, రికార్డింగ్ జరుగుతోందా, నైట్ విజన్ సదుపాయం సక్రమంగా ఉందా అనే అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తే నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయాన్ని కలిగించడంతో పాటు, ఏదైనా అనుకోని ఘటన జరిగినా నిందితులను గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతాయని సీపీ పేర్కొన్నారు. ఇంటర్నెట్ సదుపాయం కలిగిన సీసీటీవీ కెమెరాలైతే మొబైల్ ఫోన్ యాప్ ద్వారా లైవ్ ఫుటేజ్ వీక్షంచే విధంగా ముందుగానే సెటప్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే విషయాన్ని పొరుగువారికి లేదా నమ్మకమైన వ్యక్తికి ముందుగా తెలియజేయడం, అవసరమైతే సంప్రదింపు ఫోన్ నంబర్ ఇవ్వడం భద్రతకు మరింత దోహదపడుతుందని తెలిపారు. రాత్రి సమయాల్లో ఇంటి వెలుపల లైట్లు వెలిగేలా టైమర్ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇల్లు ఖాళీగా ఉందనే అనుమానం కలగకుండా ఉంటుందని వివరించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కదలికలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, లేదా డయల్ 100 లేదా 112కు ఫోన్ చేయాలని పోలీస్ కమిషనర్ ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమవుతుందని, ప్రతి పౌరుడు భద్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజలకు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ కీలక హెచ్చరికలు..

**హైదరాబాద్, జనవరి 10:** ప్రజలకు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆల్మంట్- కిడ్ సిరప్ వినియోగాన్ని వెంటనే నిలిపేయాలని ఆదేశించింది. పిల్లలకు అలర్జీ, జ్వరం, ఆస్తమా వంటి సమస్యలకు ఆల్మంట్ - కిడ్ సిరప్‌ను వినియోగిస్తుంటారు. అయితే ఈ సిరప్‌లో విషపూరితమైన ఇథలీన్ గ్లైకాల్ కలుషితమై ఉన్నట్లు గుర్తించారు. కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి వచ్చిన రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ డ్రగ్ కంట్రోల్ ఈ



మేరకు హెచ్చరికలు జారీ చేసింది. ఎవరైనా ఈ సిరప్ నియోగిస్తుంటే తక్షణమే నిలిపేయాలని టీజీసీఏ సూచనలు చేసింది. అలాగే సిరప్ వినియోగ సమాచారాన్ని సమీప డ్రగ్ కంట్రోల్ అధికారికి ఇవ్వాలని సూచించింది. పిల్లలకు వాడే సిరప్ కావడంతో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇథిలీన్ గ్లైకాల్ వల్ల కిడ్నీ సమస్యలు, న్యూరాలజికల్ డ్యామేజ్ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

## గ్రేవ్యార్డ్ ప్రాజెక్ట్కు వ్యతిరేకంగా నిరసన..

**హైదరాబాద్:** ఎర్రగడ్డ పరిధిలోని బ్రిగేడ్ సిటడెల్, వాసవి బృందావనం, కల్పతరు రెసిడెన్సీ అపార్ట్మెంట్లలో నివసిస్తున్న ఫ్లాట్ యజమానులు, నివాసితులు కలిసి ఎర్రగడ్డలో ప్రతిపాదిత గ్రేవ్యార్డ్ ప్రాజెక్ట్కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు... నివాస ప్రాంత జోనింగ్ను కాపాడటం, ప్రజారోగ్యం, భద్రత, అలాగే ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల చట్టబద్ధ హక్కులను పరిరక్షంచాలని వారు కోరారు. గ్రేవ్ యార్డ్ వల్ల నివాసితులకు ఎదురయ్యే సమస్యలను తెలియజేస్తూ నివాస ప్రాంతాలలో గ్రేవ్ యార్డ్ ఏర్పాటు చెయ్యొద్దని నినదించారు...

## అంబర్పేట్ ఎస్ ఐ భాను ప్రకాష్ రెడ్డి అరెస్ట్



**హైదరాబాద్:** అంబర్ పేట పోలీసు స్టేషన్ లో ఎస్సై గా పని చేస్తున్న భాను ప్రకాష్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. భాను ప్రకాష్ రెడ్డి బెట్టింగ్ అప్పులు తీర్చేందుకు రికవరీ సొత్తు కాజేసి తాకట్టు పెట్టిన విషయం తెలిసిందే. తన సర్వీస్ రివాల్వర్ ను ఎక్కడో పోగొట్టుకున్నాడు. ట్రైన్ లో ప్రయాణిస్తున్న సందర్భంలో రివాల్వర్ పోయిందని స్టేట్మెంట్ ఇచ్చాడు. ఎంత వెతికినా గన్ కనిపించలేదని చెప్పాడు. భాను ప్రకాష్ రెడ్డి ఏపీ లో గ్రూప్2 ఉద్యోగం పొందాడు. ఇక్కడ రిలీవ్ చేయాలని రిక్వెస్ట్ పెట్టుకున్నాడు.

## కిక్కిరిస జూబిఎస్

**సికింద్రాబాద్:** సికింద్రాబాద్ జేబీఎస్ బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది.. సంక్రాంతి పండుగ సెలవులు ప్రకటించడంతో నగరవాసులు వారి గ్రామాలకు వెళ్లేందుకు జేబీఎస్ బస్టాండ్ కు చేరుకుంటున్నారు.. ఒక్కసారిగా ప్రయాణికుల రద్దీ పెరగడంతో బస్సుల కొరకు గంటల తరబడి ప్రయాణికులు ఎదురు చూడవలసి వస్తుంది.. బస్సుల్లో సీట్లు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు... రద్దీకి తగ్గట్టుగా బస్సులు లేకపోవడంతో ప్రయాణికుల అవస్థలు అంతా ఇంతా కాదు

# మౌలిక సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం...

**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.**

**నాగర్ కర్నూల్ జనవరి 10 (స్కై న్యూస్)** వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రెండు సంవత్సరాలుగా పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు శనివారం మునిసిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణాలు మరియు డ్రైనేజీ నిర్మాణపు పనులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ సమీపంలోని చందాయిపల్లి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని రోడ్డు అస్తవ్యస్తంగా ఉండటం వల్ల వ్యవసాయపు పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని రైతుల ఆయన దృష్టికి తీసుకువచ్చారు దీనితో ఆయన వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించి గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణంలోని కాలనీలను సుందరంగా తీర్చిదిద్దేందుకు



గతంలో ఎప్పుడూ లేనివిధంగా నిధులను మంజూరు చేయించడం జరిగిందని సంక్షమం సంస్థల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ లాంటి పనులను చేపట్టడం జరిగిందని ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు



ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్బి రాజశేఖర్ మాజీ కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు నిజాముద్దీన్ సునేంద్ర బచ్చన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ వంకేశ్వరం నిరంజన్ జహంగీర్ మధు శేఖర్ తోపాటు పలువురు పాల్గొన్నారు

## ఇందిరమ్మ బ్యాగుల పంపిణీ, నూతన విద్యుత్ లైట్లను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి








**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 10:-** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలోని ఎస్ బీ పల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు పండగ వాతావరణంలో జరిగాయి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఘనంగా ప్రారంభించారు ప్రభుత్వ సంక్షమ పథకాల్లో భాగంగా గ్రామస్తులకు ఇందిరమ్మ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి మెరుగైన వెలుతురు కోసం ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ లైట్లను ప్రారంభించారు గ్రామంలో లో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు శంకుస్థాపన చేశారు గ్రామ సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి, ఉప సర్పంచ్ గణేష్, వార్డు సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించారు గ్రామాభివృద్ధిలో అనుభవం ఉన్న గ్రామ మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, ఎమ్మె వెంకటయ్య,మల్ రెడ్డి మల్లారెడ్డి మాజీ ఉప సర్పంచ్ ఎమ్మె బాలరాజ్ మాజీ వార్డు సభ్యులు కూడా హాజరై పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలే మా ప్రాధాన్యతని మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు గ్రామ మాజీ సర్పంచ్, కొత్తూరు మండల కాంగ్రెస్ సీనియర్ నేత అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ను నివారించడానికి ఇందిరమ్మ బ్యాగులను పంపిణీ చేసినట్లు తెలిపారు విద్యుత్ లైట్లు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ రాకతో తమ వీధులు వెలుగులతో నిండుతాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రముఖ నటుడు నిర్మాత బండ్ల గణేశ్ షాద్‌నగర్ నుంచి తిరుమల వరకు మహా పాదయాత్ర

**ఈ నెల 19వ తేదీన షాద్‌నగర్‌లోని తన స్వగృహం ప్రారంభించనున్న పాదయాత్ర**



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10:-** రంగారెడ్డి జిల్లాలు షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ తిరుమల వేంకటేశ్వర స్వామి మొక్కు తీర్చుకోనున్నారు షాద్‌నగర్ నుంచి తిరుమల వరకు మహా పాదయాత్ర చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు రాజకీయ, సినీ వర్గాల్లో ఈ నిర్ణయం ఆసక్తికరంగా మారింది బండ్ల గణేశ్ పాదయాత్ర నిర్ణయం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది నెటిజన్లు ఆయన సంకల్పాన్ని మెచ్చుకుంటూనే ఇంత దూరం నడవడం అంటే చిన్న విషయం కాదని అభిప్రాయపడుతున్నారు సీఎం నారా చంద్రబాబు నాయుడు గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన సమయంలో బండ్ల గణేశ్ తీవ్ర ఆవేదనకు గురయ్యారు చంద్రబాబు నాయుడు నిర్దోషిగా విడుదల కావాలని, తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆయన తిరుమల శ్రీవారికి మొక్కుకున్నారు 2024 ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించి చంద్రబాబు మళ్లీ సీఎం అయిన విషయం తెలిసిందే ఇప్పుడు ఆ మొక్కును తీర్చుకునేందుకు బండ్ల గణేశ్ సిద్ధమయ్యారు చంద్రబాబు పట్ల తనకున్న అభిమానాన్ని ఈ యాత్ర ద్వారా బండ్ల గణేశ్ చాటుకుంటున్నారు తాజాగా ఆయన ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించడమే కాకుండా, తన రాజకీయ అభిమానాన్ని కూడా చూపనున్నారు బండ్ల గణేశ్ ఈ నెల 19వ తేదీన షాద్‌నగర్‌లోని తన స్వగృహం నుంచి పాదయాత్ర ప్రారంభించనున్నారు అక్కడి నుంచి కాలినడకన తిరుమల చేరుకుని శ్రీవారిని దర్శించుకోనున్నట్లు చెప్పుకొచ్చారు ఈ మహా పాదయాత్రలో రోజూ నిర్దిష్ట దూరం నడవడం భక్తులతో కలిసి శ్రీవారి నామస్మరణ భక్తి వాతావరణంలో ప్రయాణమే లక్ష్యంగా ఈ పాదయాత్ర కొనసాగనుంది ఈ నెల 19వ తేదీన షాద్‌నగర్‌లోని తన స్వగృహం నుంచి భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహించి పాదయాత్రను ప్రారంభించనున్నారు కాలినడకన తిరుమల చేరుకుని శ్రీవారిని దర్శించుకుని తన మొక్కును సమర్పించుకుంటారు బండ్ల గణేశ్ నిర్ణయం రాజకీయ, సినీ పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది ముఖ్యంగా చంద్రబాబుకి సంబంధించిన అంశం కావడంతో ఈ పాదయాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంద షాద్‌నగర్ నుంచి తిరుమల వరకు బండ్ల గణేశ్ చేపట్టనున్న మహా పాదయాత్ర భక్తి, రాజకీయ ప్రాధాన్యత కలగలిపిన కార్యక్రమంగా మారనుంది.

## హైమాక్స్ లైట్ ను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10:-** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామంలో పాలమూరు ఎంపీ శ్రీమతి డికె అరుణమ్మ నిధుల ద్వారా ఏర్పాటుచేసిన హైమాక్స్ లైట్ ను గ్రామ సర్పంచ్ బోయ అశోక్ ఆధ్వర్యంలో ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ డి కె. అరుణ అడిగిన వెంటనే హైమాక్స్ లైట్ ను పర్వతాపూర్ గ్రామానికి మంజూరు చేయడం జరిగిందన్నారు పర్వతాపూర్ గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులకు ఎంపీ నిధుల ద్వారా కావలసిన సహకారం అందిస్తానని ఎంపీ అరుణ తెలపడం జరిగిందన్నారు రాజకీయాలు పక్కన పెట్టి కలిసి మెలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు విష్ణువర్ధన్ రెడ్డి సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మకాంత్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు మరాఠి సురేష్, యాదయ్య, బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, విజయ్ బాస్కర్, మోహన్ సింగ్, చేగు సుధాకర్ అప్ప, బాల్ రెడ్డి, దినేష్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్యం చేస్తాం..

**ఏబీవీపీ సోషల్ మీడియా రాష్ట్ర కోకన్వీనర్ ప్రసాద్ కుమార్**



**నాగర్ కర్నూల్ జనవరి 10 (స్కై న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రభుత్వ వైఫల్యాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరిస్తూ విద్యార్థులను చైతన్యం చేస్తామని ఏబీవీపీ రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ ప్రసాద్ కుమార్ అన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల శంషాబాద్ లో జరిగిన 44వ రాష్ట్ర మహాసభలలో జిల్లా కో కన్వీనర్ గా ఉన్న తనను రాష్ట్ర కోకన్వీనర్ గా రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ ప్రకటించారని వివరించారు. నియామకం పట్ల జిల్లా ఏబీవీపీ నాయకులు హర్షం వ్యక్తం చేయగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థి నాయకుడిగా పనిచేస్తూ విద్యారంగ సమస్యలపై నిర్వహించిన పోరాటాలను దృష్టిలో ఉంచుకొని తనకు రాష్ట్ర నాయకత్వం బాధ్యత అప్పగించిందని వివరించారు. నగర కార్యదర్శిగా విభాగ సోషల్ మీడియా కో కన్వీనర్ గా నిర్వహించిన బాధ్యతలు సమర్ధవంతంగా పూర్తి చేయడం జరిగిందని విద్యార్థులను చైతన్యం చేసి ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయం సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులను జిల్లాలో విజయవంతం చేయడంతో పాటు ఏబీవీపీ బలోపేతానికి నిర్విరామంగా కృషి చేస్తానని ఆయన అన్నారు

### శ్రీ భవిష్య మౌంటెన్సీ పాఠశాల సంక్రాంతి ముగ్గుల విద్యార్థులకు పోటీలు



**హైదరాబాద్( స్కై న్యూస్) జనవరి 9:**ఎల్బీనగర్ డివిజన్ బియన్ రెడ్డి నాగార్జున కాలనీ హస్తినాపురంలోని శ్రీ భవిష్య మాంటిసరి పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ టి .శ్రీనివాస్ రెడ్డి మరియు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ముగ్గులు వేయడం పతంగులు తయారు చేయడం లో వారి ప్రతిభను చూపారు.

## ఇప్పలపల్లి ప్రీమియర్ లీగ్ 7 ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

**యువత ఉన్నతస్థాయికి ఎదగాలి**

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10:-** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సాయంతో నిర్వహిస్తున్న ఇప్పలపల్లి ప్రీమియర్ లీగ్ – 7 క్రికెట్ టోర్నమెంట్ ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ ప్రారంభించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ యువత చదువు ఆటపాటలు వ్యాపార రంగాలతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని జీవితంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించాలని అన్నారు క్రీడలు మానసిక ఉల్లాసం సంపూర్ణ ఆరోగ్యం అందిస్తుందని అన్నారు గ్రామస్థాయిలోని క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని అన్నారు అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులను అభినందించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, పీఎసీఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ అంజి రెడ్డి, సర్పంచులు మంజుల జంగయ్య, రామకృష్ణ, రాజు, మాజీ సర్పంచ్ యాదగిరి రావు, వెంకట్ రెడ్డి, వెంకటయ్య, ఆంజనేయులు, లక్ష్మనారాయణ, నాయకులు జగన్మోహన్ రెడ్డి, జమాల్ ఖాన్, ప్రేమ్ కుమార్ గౌడ్, భద్రు నాయక్, గుండు అశోక్, నవీన్, రాఘవేందర్ గౌడ్, వెంకటేష్, బాబు, ఉమాపతి, రామ్, అసిఫ్, నగేష్, శ్రీశైలం, శ్రీరాములు, శివ, శ్రీకాంత్, సాయి, వినయ్, బాలు, కుమార్, సిద్దు, సంజు నాయక్, రాజేష్ నాయక్, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతతో సేవలు అందిస్తూ కీర్తిని ఆర్జించాలి....

**మేవా క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే**



**నాగర్ కర్నూల్ జనవరి 10 (స్కైన్యూస్)** ఉద్యోగులు నిస్వార్థంతో బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తూ కీర్తిని ఆర్జించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి వారు పనిచేస్తున్న శాఖలలో పేదలను ఆదుకోవాలని ఆకాంక్షంచారు. ఉద్యోగులు సంఘంగా ఏర్పడి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అర్షనీయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్ రెడ్డి మాల ఉద్యోగుల సంక్షమ సంఘం జిల్లా అధ్యక్షులు కూన గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి తగిలి వెంకటపతి కోశాధికారి కోటేశ్వర్ సీనియర్ సభ్యులు కూన శంకరయ్య మాల విద్యా సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య రాష్ట్ర కార్యదర్శి కురుమయ్య సామా రమేష్ అంబేద్కర్ ఐడియాలజీ మిషన్ అధ్యక్షులు మద్దిలేటి మాల విద్యా సంక్షమ సొసైటీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు గడ్డం బాలరాజు గాజుల బాలరాజు సురేష్ చెన్నయ్య కుర్మయ్య రమేష్ రాములు శ్రీను యాదయ్య శివకుమార్ నరసింహ రాములు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...

**పేదలందరికీ అండగా నిలుస్తా**

**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్**



**నాగర్ కర్నూల్ జనవరి 10 (స్కై న్యూస్)** పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షమ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని బిజినేపల్లి మరియు తిమ్మాజీపేట మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం చూసేందుకే రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను అధికారులు బాధ్యతతో ఎంపిక చేయాలని అదేవిధంగా పేద ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే తనకు నేరుగా వివరించవచ్చని వాటిని పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సబ్బండావర్గాల జీవితాలలో వెలుగులు నింపేందుకే ఆర్థిక ఇబ్బందులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని వాటన్నిటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని కోరారు. పేద ప్రజలకు కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడంతో పాటు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు ఆయా మండలాల స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## కాకతీయ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు




**జోగులాంబ గద్వాల, జనవరి 10(స్కై న్యూస్):**గద్వాల పట్టణంలోని కాకతీయ టెక్నో స్కూల్లో విద్యార్థులు రంగురంగుల రంగవల్లికలు అద్ది ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీకాంత్ జోషి ఆధ్వర్యంలో విద్యార్థినిలు వివిధ రకాల ముగ్గులు వేసి అలరించారు. ఈ సందర్భంగా సంక్రాంతి పర్వదిన విశేషాలను శ్రీకాంత్ జోషి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు

ఆదివారం 11 జనవరి 2026

# రోగ నిరోధక శక్తిని పెంచేందుకు టీకాలు

నాగర్ కర్నూల్ జనవరి 10 (స్కైన్యూస్) గొర్రెలలో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు ప్రభుత్వం ఉచితంగా అమ్మ తల్లి టీకాలను సరఫరా చేయడం జరిగిందని గ్రామాలలో శిబిరాలను ఏర్పాటు చేసి టీకాలను సరఫరా చేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారులు డాక్టర్ టీ కల్పనా మరియు పి అశోక్ లు తెలిపారు మండల పరిధిలోని గగ్గలపల్లి మరియు నాగర్ కర్నూల్ లో శిబిరాన్ని నిర్వహించి గొర్రెలకు టీకాలను సరఫరా చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ టీకాల ద్వారా గొర్రెలకు బలమైన రోగ నిరోధక శక్తి అందుతుందని తద్వారా గొర్రెలకు వైరస్ సోకకుండా వ్యాధి తీవ్రతను తగ్గిస్తుంది అన్నారు. గ్రామాలలో ఏర్పాటు చేస్తే శిబిరాలకు గొర్రెల కాపరులు తరలించి టీకాలను వేయించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీశైలం సురేందర్ సతీష్ కురుమూర్తి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు



# పౌష్టికాహారాలతో సంపూర్ణ ఆరోగ్యం

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ.**

**రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ రోహిత్.**

నాగర్ కర్నూల్ జనవరి 10 (స్కైన్యూస్) ప్రతి ఒక్కరూ ప్రతినిత్యం పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా రోగాలను తగ్గించుకోవచ్చని సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని రెసిడెన్ట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ రోహిత్ అన్నారు శనివారం లయన్స్ క్లబ్ వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని సాధారణ ఆసుపత్రిలో రోగులకు మరియు వారి సహాయకులకు పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆకుతోట రోహిత్ మాట్లాడుతూ ప్రతినిత్యం భోజనంలో పోషక ఆహార పదార్థాలు ఉండే విధంగా తీసుకోవాలని కోరారు. ప్రతి మనిషి విటమిన్లు లవణాలు ప్రోటీన్లు ఉండే విధంగా ఆహారాన్ని భుజిస్తే రోగాలను దూరం చేసుకోవడం సాధ్యమే అన్నారు ఈ సందర్భంగా పలుబార్డులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి కార్యదర్శి మల్లిపెద్ది సురేష్ కుమార్ కోశాధికారి దొడ్ల పరమేశ్వర్ రెడ్డి తోపాటు తిప్ప శ్రీను రిటైర్డ్ ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి అమరేందర్ రెడ్డి తోపాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు




తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల జోలికి వస్తే ఊరుకోం

సుందర్ కల్లూరి

# సంఘాలు కాదు జర్నలిస్టుల సంక్షమమే మాకు ముఖ్యం..

**జర్నలిస్టులను వేరు చేసి చూడడం తగదు.**

**చిన్న పత్రికలకు, డిజిటల్ మీడియాకు అక్రిడేషన్ ఇవ్వాలి.**

**జీవో 252 ని పునఃసమీక్షంచాలి.**

**హైదరాబాద్, జనవరి 10 (స్కై న్యూస్) :** తెలంగాణలోని ప్రతీ జర్నలిస్ట్ కి న్యాయం జరగాలని రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు, చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా అంటూ వేరు చేయడం తగదని, జీవో 252 ని పునఃసమీక్షంచాలని, అర్హులైన ప్రతీ జర్నలిస్ట్ కి అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని, ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షమ పథకాలన్నీ జర్నలిస్టులకు అందాలని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షమ సంఘం ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి డిమాండ్ చేసారు. తెలంగాణ వ్యాప్తంగా విధి నిర్వహణలో ఉన్నటువంటి జర్నలిస్ట్ ల జోలికి వస్తే మాత్రం ఎంతటి వారైనా సరే ఉపేక్షంచే ప్రసక్తే లేదంటూ హెచ్చరించారు. మీకు జరిగిన ఇబ్బంది మా దృష్టికి తీసుకొస్తే, తెలంగాణ జర్నలిస్టు సంక్షమ సంఘం మీ దగ్గరికి వచ్చి మీకు కొండంత అండగా ఉంటుందని జర్నలిస్టులందరికీ భరోసా ఇచ్చారు. నేపథ్యంలో మంగళవారం తెలంగాణ జర్నలిస్ట్ సంక్షమ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు ఆనం చిన్ని వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి, తెలంగాణ జర్నలిస్టు సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కీర్తీ సంతోష్ రాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్, గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి సాయి గౌడ్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# దర్గా బైపాస్ సర్వే పూర్తి...

**మజీద్( తండా) రోడ్డు ఇంటి నుండి ఈద్గావరకు**

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం లో కొత్తూరు మండలం ఎన్నో నర్వ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన జహంగీర్ పీర్ దర్గా భక్తుల తాకిడి వలన విపరీతమైన ట్రాఫిక్ సమస్యలు వచ్చేవి గత పది సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ఎనాడు దర్గా అభివృద్ధి కోసం పనిచేసిన దాఖలాలు లేవు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు గ్రామస్థులు తెలపడం జరిగింది బైపాస్ రోడ్డు ను నిర్మిస్తే దాదాపు ఆరు గ్రామాల ప్రజలకు కూడా చాలా సౌకర్యాశీ కలుగుతుంది అన్ని చెప్పడం వలన దర్గాలో చాలా రద్దీ తగ్గుతుందని తెలియజేసి దానికోసం హెచ్ఎండిఏ నిధులు మంజూరు చేయించడమే కాకుండా ఎలాంటి ఆవంతరాలు లేకుండా ఎవరికి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ సర్వేయర్ చేత సర్వే కోసం ఎమ్మెల్యే శంకర్ కొత్తూరు తహసిల్దార్ గారికి చెప్పడం వలన ఈ రోజు సర్వే పూర్తి అయినా సందర్భంగా కొత్తూరు తాహసిల్దార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు రైతులు గ్రామ పెద్దల పాల్గొన్నారు.



# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు

**జోగులాంబ గద్వాల, జనవరి 10 (స్కై న్యూస్,):** గద్వాల పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు బహుజన బిడ్డ,జనహృదయ నేత, గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు జన్మదినం సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు ప్రారంభించారు.అదే విధంగాప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా

# పోలీసు జాగ్రత్తలు..

**కమిషనర్ ఆఫ్ పోలీస్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ సూచనలు**

**షాద్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ వెల్లడి**

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10:-** రంగారెడ్డి జిల్లాలోని పరిసర ప్రాంతాలలో సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తమ స్వస్థలాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో ఖాళీగా ఉండే నివాస గృహాల్లో దొంగతనాలు ఇతర ఆస్తి సంబంధిత నేరాలు జరగకుండా నివారించేందుకు ఫ్యూచర్ సిటీ పోలీస్ ప్రజలకు ఈ క్రింది భద్రతా సూచనలు జారీ చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు పత్రికా ప్రకటనను షాద్ నగర్ పట్టణ విజయకుమార్ విడుదల చేశారు పలు సూచనలు సలహాలను ఆయన ప్రకటనలో పేర్కొంటూ ప్రజలకు సూచనలు ఇల్లు వదిలి వెళ్లే ముందు తలుపులు కిటికీలు గ్రిల్లులు అన్నింటిని బలమైన నమ్మదగిన తాళాలతో సురక్షతంగా తాళం వేయాలి నగదు బంగారు ఆభరణాలు ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి ప్రధాన ద్వారం వద్ద తెరలను ఉపయోగించి తాళాలు బయటికి కనిపించకుండా అన్యుల దృష్టికి రాకుండా చూడాలి సాధ్యమైనచోట ఆటోమేటిక్ టైమర్లను ఉపయోగించి లైట్లను కొంత కొంత వ్యవధిలో వెలిగేలా చేసి ఇల్లు ఖాళీగా లేదన్న భావన కలిగించాలి సాధ్యమైతే పండుగ సెలవుల సమయంలో ఇల్లు ఖాళీగా ఉండకుండా భద్రత కోసం సమీప బంధువులు లేదా కుటుంబ మిత్రులను ఇంట్లో ఉండమని కోరాలి విశ్వసనీయమైన పొరుగువారికి సమాచారం ఇచ్చి మీ గైర్హాజరీలో ఇంటిపై నిఘా ఉంచమని అభ్యర్థించాలి అపార్ట్మెంట్లు నివాస సముదాయాలు గేటెడ్ కమ్యూనిటీలలో నివసించే వారు అక్కడి భద్రతా సిబ్బంది వాచ్మెన్ లేదా రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లను తమ నివాసంపై కుణ్ణంగా నిఘా ఉంచేలా కోరాలి మీ ప్రయాణ ప్రణాళికలు లేదా ఇంట్లో లేరన్న వివరాలను సోషల్ మీడియా వేదికలపై పంచుకోకూడదు భద్రతా సిబ్బంది, వాచ్మెన్ తమ ప్రాంతంలోకి ప్రవేశించే అనుమానాస్పద లేదా తెలియని వ్యక్తుల వివరాలను క్షణ్ణంగా విచారించి గుర్తింపు ధృవీకరణ చేయాలి హాస్టల్ వార్డెన్లు, లాడ్జ యజమానులు అనుమతి లేని వ్యక్తులను తాత్కాలికంగానైనా ఉండనివ్వకూడదు ప్రతి నివాసితుడి గుర్తింపును ధృవీకరించి సరైన రికార్డులు నిర్వహించాలి సీసీటీవీ కెమెరాలు అలారం వ్యవస్థలు మరియు ఇతర భద్రతా పరికరాలు ఏర్పాటు చేసి, అవి సరిగా పనిచేస్తున్నాయో లేదో నిర్ధారించుకోవాలి వాహనాలను సురక్షతమైన భద్రమైన వెలుతురు ఉన్న ప్రదేశాల్లో మాత్రమే పార్క్ చేయాలి ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే 100 కు డైల్ చేసి సమాచారం ఇవ్వాలి తద్వారా పోలీసులు తక్షణమే స్పందించగలుగుతారు ఏవైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు డైల్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ కోరారు సంక్రాంతి పండుగ కాలంలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నివాస ప్రాంతాల్లో పట్రోలింగ్ రాత్రి గస్తీ సీసీటీవీ పర్యవేక్షణను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు ప్రజల అప్రమత్తత పోలీసుల సమన్వయంతోనే ఆస్తి నేరాలను నియంత్రించవచ్చని ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని షాద్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ కోరారు.



# సామాజిక సేవలో కేకే కృష్ణ మరో ముందడుగు

**తన సొంత నిధులతో అప్పారెడ్డి గూడ, లింగారెడ్డి గూడా, పులుసు మామిడి గ్రామాల్లో బస్టాండ్ ఏర్పాటు**

**ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ యువ నాయకుడు, సామాజిక సేవకుడు కేకే కృష్ణ నియోజకవర్గంలోని లింగారెడ్డి గూడా, అప్పారెడ్డి గూడ, పులుసు మామిడి గ్రామాలలో ప్రయాణికులకు నీడనిచ్చే బస్టాండులను నిర్మించి మరోసారి తన ఆధ్వర్యంలో చాటాడు గతంలో సామాజిక సేవకుడిగా తాను చేపట్టిన సేవా కార్యక్రమాల ద్వారా ఎంతో పేరు తెచ్చుకున్న ఈ నాయకుడు తాజాగా ఏర్పాటు చేసిన బస్టాండులను శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు కేకే కృష్ణ సామాజిక సేవలను అభినందించడమే కాకుండా ప్రజలు అవసరం వచ్చినప్పుడు అతనికి ఒక అవకాశం ఇవ్వాలని ఆకాంక్షంచారు సమాజసేవ దిశగా కేకే కృష్ణ అందిస్తున్న సేవలు అపూర్వమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు బస్టాండుల ప్రారంభోత్సవం అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జన్మదిన పురస్కరించుకొని కేకే కృష్ణ మరో నాయకుడు గుట్ట రాజు, కాంగ్రెస్ నాయకుల సహకారంతో ఈ బస్టాండులను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలన్న సంకల్పం ప్రతి రాజకీయ నాయకుడికి అవసరమని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు దళిత బిడ్డగా పుట్టినప్పటికీ చిన్న వయసు నుంచే వ్యసనాల జోలికి వెళ్లకుండా ఇలాంటి సేవా కార్యక్రమాల వైపు ముందుకు సాగడం అభినందనీయమన్నారు కేకే కృష్ణ స్వయంకృషితో జీవితంలో ఎదిగాడని అతను చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల దీవెనలు ఎప్పుడూ ఉంటాయని ఆకాంక్షంచారు బస్టాండులను ఏర్పాటు చేయడం ప్రయాణికులకు ఎంతో ఓదార్పునిస్తుందని వారి ఆశీస్సులు కూడా ఈ యువ నాయకుడికి ఉంటాయని పేర్కొన్నారు కృష్ణ చేస్తున్న సేవా కార్యక్రమాలు రాజకీయ నాయకులకు ఆదర్శమని అన్నారు అలాంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో భాగం కావడం, తనకు ఒక స్నేహితుడిగా, కుటుంబ సభ్యుడిగా ఉండడం గర్వకారణం అన్నారు ప్రతి ఒక్కరికి ఉపయోగపడే ఇలాంటి వ్యక్తులు తమ భవిష్యత్తును తామే నిర్మించుకుంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కృష్ణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జాకారం సర్పంచ్ చంద్రశేఖర్, సత్యనారాయణ, గుట్ట రాజు, సర్పంచులు సందీప్ గౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.






# నిధులతో నిండుగా పల్లెలకు పండుగ

**నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి రూ. 10 కోట్లు**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటన**

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన నెల రోజుల్లోనే గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రూ. 10 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంక్రాంతి పండుగకు ముందు తీపి కబురు చెప్పారు తెలిపారు శనివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం నూతన సర్పంచులను ప్రోత్సహించే దిశగా తొలివిడత ఈ నిధులను మంజూరు చేసిందని వెల్లడించారు త్వరలో అన్ని పంచాయతీలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు ప్రస్తుతం ఏర్పాటు చేసిన నిధుల ద్వారా ఫరూక్ నగర్, కొత్తూరు, కొందుర్గు, జిల్లేడు చౌదరిగుడా, కేశంపేట, నందిగామ మండలాలలో అభివృద్ధి పనులు అత్యవసరమైనవి గుర్తించి చేపడుతున్నామని వెల్లడించారు కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి పనులు చేస్తుందని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ తరుణంలో ఈ నిధులు విడుదల కావడం గ్రామీణ ప్రాంతాలలో పండుగ వాతావరణ అన్ని తెస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుందని, చేసేదే చెప్తుందని ఆయన అన్నారు ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ప్రజలకు ఉపయోగపడే పనుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని స్పష్టం చేశారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కృష్ణారెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, కేకే కృష్ణ, పురుషోత్తం రెడ్డి, రాజు, ముబారక్, ఖదీర్, అశోక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు తాజాగా విడుదలైన నిధులతో ఫరూక్ నగర్ మండలంలో చించోడు నుంచి వెంకటరెడ్డి పల్లి గ్రామం వరకు రూ.2.75 కోట్లతో బీటీ రోడ్డు నిర్మిస్తున్నారు అదేవిధంగా కొందూరు మండలం గుంజల పహాడ్ నుంచి చౌడాపూర్ వరకు రూ. రెండు కోట్ల 53 లక్షలతో బీటీ రోడ్డు, తంగేళ్లపల్లి నుంచి చించోడు వరకు 50 లక్షలతో బీటీ రోడ్డు, సోమవారం పాడు నుంచి అయ్యవారిపల్లె వరకు సిడి పనులకు 54 లక్షలు కేటాయించారు జిల్లేడు చౌదరిగుడా మండలంలో పద్మారం నుంచి బోయగూడా వరకు బిటి రోడ్డు కోసం 1,43 కోట్లు, చౌదరి కూడా నుంచి వీరన్నపేట వరకు సిడి పనులకు 10 లక్షలు కేటాయించారు కేశంపేట మండలంలో కాకునూరు నుంచి బయన్న గడ్డ వరకు సిడి పనులకు 12 లక్షలు, జడ్పీ రోడ్ నుంచి అవాజ్ మీద పడకల వరకు బీటీ రోడ్డుకు 82 లక్షల 50 వేలు, జడ్పీ రోడ్ నుండి రామేశ్వరం వరకు బీటీ రోడ్డుకు 66 లక్షలు కేటాయించార కొత్తూరు మండలంలో గూడూరు నుంచి పెద్దగుట్ట తండా వరకు సిడి పనులకు 18 లక్షలు, నందిగామ మండలంలో వీర్లపల్లి లో ప్రభుత్వ భవన నిర్మాణానికి 36 లక్షల 50 వేలు కేటాయిస్తున్నారు.



# కొందుర్గు ప్రీమియర్ లీగ్ సీజన్ 6 క్రికెట్ టోర్నమెంట ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10:-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల పరిధిలో కొందుర్గు ప్రీమియర్ లీగ్ సీజన్ – 6 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే లను ఘనంగా సన్మానించి క్రీడాకారులు ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ యువత కృషి పట్టుదలతో కష్టపడి క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు లభిస్తుందని అన్నారు క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా అవి ఆరోగ్యకరమైన జీవితానికి విజయవంతమైన భవిష్యత్తుకు పునాది వేస్తాయని అన్నారు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుతోపాటు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం క్రమశిక్షణ జట్టు స్ఫూర్తి వంటివి సాధించవచ్చని ఇవి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి దోహదపడతాయని అన్నారు అంతేకాకుండా జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో పాల్గొనాలని తెలిపారు యువతకు తన పూర్తిసహకరం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు ఈ టోర్నమెంట్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు ఎ. కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రమేష్ గౌడ్, కేకే కృష్ణ, మాజీ సర్పంచ్ యాదయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మండల యువకులు, క్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి...

**బి ప్రిన్సిపల్ రామకృష్ణ**

**నారాయణపేట జనవరి 10: (స్కైన్యూస్)** క్రీడలు మానసిక శారీరక ఉత్సాహం కలిగిస్తాయని నారాయణపేట సాయి కోఆపరిటివ్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అన్నారు.సోమవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేక్ ఉత్సవ పేరిట శ్రీ సాయి జూనియర్ కళాశాల విద్యార్థు లకు స్థానిక కళాశాల మైదా నంలో క్రీడా పోటీలను నిర్వహించారూ.ఈ సంద ర్భంగా క్రీడలు ప్రారంబించిన ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లా డుతూ క్రీడలు విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసాన్ని స్తాయని అన్నారు. ఆరోగ్య వంతమైన శరీరము ఆరో గ్యవంతమైన మనసును కలి గి ఉంటుందని అన్నారు.అ లాంటి విద్యార్థులే విద్యా రంగంలో ఎలాంటి సవాలనై నా ఎదుర్కొంటారని అన్నా రు. ప్రతి సంవత్సరము ఉమ్మడి జిల్లాలో ఏ జూనియ ర్ కళాశాల నిర్వహించని విధంగా విద్యార్థుల కోసం సాంస్కృతిక



కార్యక్రమాలు. క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థులకు ఈరోజు క్రీడా మైదానం లో కబడ్డీ, ఖో ఖో, వాలీబా ల్,అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. అదేవిధంగా ఇండోర్ గేమ్స్ క్యారమ్స్, చెస్,రంగోలి వినోదభరితమై న క్రీడలు నిర్వహించడం జరిగింది.ఈ క్రీడలలో అమ్మా యిలు, అబ్బాయిలు వేరు వేరుగా ఉత్సాహంగా పాల్గొని ఆనందంతో పరవశించా రు.కబడ్డీ లో బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న భానుప్రియ టీం,మొదటి స్థానంలో ఎమ్. పి సి. ద్వితీయ సంవత్సరము నమ్రత టీం ద్వితీయ స్థానంలోనిలిచింది.అబ్బాయిల విభాగంలో శ్రీకాంత్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యా ర్థుల టీం, అకిరా నందన్ సిఇసి మొదటి సంవత్సరం టీం ద్వితీయ స్థానంలో నిలి చింది. ఖో ఖో వి భాగంలో బాలికల విభాగంలో భాను ప్రియ టీం ఐశ్వర్య టీంలు అబ్బాయిల విభాగంలో కళ్యాణ్ టీం మొదటి స్థానం లో అచ్యుత్ టీం ద్వితీయ స్థానంలో నిలిచింది.ఈ కార్య క్రమంలో కళాశాల యాజమా న్య సభ్యులు వై జనార్ధన్ రెడ్డి,శంకర్,శశికుమార్,రఘుపతి రెడ్డి,గరిడి రఘుప తి,వ్యాయామ ఉపాధ్యాయు లు రమణ,లక్ష్మ,హారిక సాదిక్,రవి,అజయ్ కళాశాల బృందం రాజు, రాయుడు, రవిబాబు, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాలు

**నారాయణపేట జనవరి 10: (స్కైన్యూస్)** నారాయణపేట మండలం సింగారం,చిన్న జాత్రం గ్రామాల్లో శనివారం చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత కంటి వైద్య శిభిరాలు నిర్వహించారు.ఈ శిబిరాన్ని సింగారం లో సర్పంచ్కే.నాగిరెడ్డి,చిన్నజత్రం లో సర్పంచ్ జ్యోతి ప్రారంబిం చారు.ఈ కార్యక్రమంలో



చేయుట స్వచ్ఛంద సంస్థ అధ్యక్షరాలు పి ఈశ్వరమ్మ ప్రధాన కార్యదర్శి టి మాధవ్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఈజీఎస్ సోఫి ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ సర సలహాదారులు రమేష్ కుమార్ నడిమింటి నగేష్ తిమ్మప్ప వార్డ్ మెంబర్ చక్రవర్తి అప్రోమెస్టిక్ సరోజినీ హాస్పిటల్ భాను ప్రసాద్ ఐ టెక్నీషియన్ సాయి కుమారి 85 మంది కంటి పరీక్ష చేయించుకోగా 14 మందికి అద్దాలు ఇవ్వడం జరిగింది నలుగురిని ఆపరేషన్ కి రాయించుకోవడం జరిగింది ఈ ఉచిత కంటి శిబిరాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తా మని సంస్థ అధ్యక్షులు. పి ఈశ్వరమ్మ జనరల్ సెక్రటరీ టీ మాధవ్ ఉపాధ్యక్షులు ఎం ప్రవీణ్ కుమార్ జిల్లా జనరల్ సెక్రెటరీ సోఫీ ఈ కార్యక్రమం లో పాల్గొని తెలిపారు.

# ఎమ్మెల్సి నవీన్ రెడ్డి సిపారసుతో మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## కేశంపేట మండల కేంద్రంలో లబ్ధిదారులకు చెక్కులు అందచేత

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10:-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లో ఎమ్మెల్సి నవీన్ రెడ్డి సిపారసుతో మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో కేశంపేట మండల కేంద్రంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కేశంపేట మండలంలోని పాపిరెడ్డి కూడా గ్రామానికి చెందిన భయగారి రామస్వామి, తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన కొవ్వూరు అరుణ, ఇప్పలపల్లి గ్రామానికి చెందిన గోస్కి స్ఫూర్తి, సంతాపూర్ గ్రామానికి చెందిన నాగుల కళమ్మ,తెల్లపలుగు తాండ గ్రామానికి చెందిన కేతావత్ దీప్లా, రాగ్యతండ గ్రామానికి చెందిన అంగోత్ అఖిల్ తదితరులకు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి సిపారసుతో మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కులను కేశంపేట మండలం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ స్సర్పంచ్ లు తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి, కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు, కాకునూర్ మాజీ యారం శేఖర్ రెడ్డి, లింగం దాన సర్పంచ్ నాగిల వెంకటేష్, ఇప్పలపల్లి సర్పంచ్ మంద మంజుల



జగయ్య,మాజీ ఎంపీటీసీ రాంచందర్ నాయక్, పోల్కొని గుట్ట తండా సర్పంచ్ భాస్కర్ నాయక్, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ తోట ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ నాగిళ్ళ యాదయ్య,మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, తొమిది రేకుల మాజీ ఉపసర్పంచ్ రాం రెడ్డి, పాపిరెడ్డి గూడా ఉపసర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి వార్డుమెంబర్స్ జ్యోతి నరేందర్ జి అబ్బీ శ్రీనివాస్ మోహన్ రెడ్డి కృష్ణ రెడ్డి, పల్లటి కృష్ణయ్య,బద్రు



నాయక్, గూడా శేఖర్ గుండు రామక్రిష్ణ సిలివెరీ రవి, గొల్ల ఆంజనేయులు రవి, రాజు, వీరేష్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తొమ్మిరేకుల బి ఆర్ ఎస్ పార్టీ ప్రసిడెంట్ గోస్కె నర్సింలు రామ్ రెడ్డి, సంతాపూర్ పార్టీ ప్రసిడెంట్ నరేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ సాజిద్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయా గ్రామస్తులు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**కార్పొరేషన్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి**

**ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి: కాపు సీతాలక్ష్మ**

**కొత్తగూడెం జనవరి 10( స్కై న్యూస్):**కార్పొరేషన్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మ కమిషనర్ సుజాతను కోరారు. శనివారం కమిషనర్ ను కలిసి వినతిపత్రం



అందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతినెల 4వ తేదీ లోపు పారిశుద్ధ్య కార్మికులకు గౌరవ వేతనం చెల్లించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వంలో పురపాలక శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నప్పుడు నాల్గవ తేదీ లోపు వేతనాలు చెల్లించామని గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ, సమ్మక్క సారక్క జాతర ఉన్న నేపథ్యంలో కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. పదవ తేదీ వచ్చిన పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులకు నేటికీ గౌరవ వేతనం అందలేదని విమర్శించారు. తద్వారా పారిశుద్ధ్య కార్మికులు పనులు మానేయడంతో కొత్తగూడెం కార్పొరేషన్ మురికి కూపంగా మారుతుందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని స్పష్టం చేశారు.

# పాడి పంటల పండుగ, సంక్రాంతి పండుగ

## మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**కొత్తగూడెం జనవరి 10( స్కై న్యూస్):**సంక్రాంతి ధర్మిక పండుగ కాదని, పాడి పంటల పండుగ, రైతుల పండుగ అని కులమతాలకు అతీతంగా మనందరి పండుగ అని స్థానిక భద్రాద్రి కొత్త గూడెం జిల్లా రామవరం లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని. మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ రోజు పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక అని, అన్న ప్రదాత అని అలాంటి రైతులు పంట చేతికి వచ్చాకా ఆ పై వాడికి కృతజ్ఞతలు తెలిజేస్తూ జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు.రైతులు సంతోషం గా ఉంటేనే మనమంతా సుఖసంతోషాలతో ఉంటామని , అలాంటి రైతన్నల పండుగ సంక్రాంతి కులమతాలకు అతీతంగా గౌరవించాలి కోరారు. మన సంతోష సమయంలో మనకు అన్నం పెట్టే రైతన్నను జ్ఞాపకం చేసుకోవాలని, వీలైతే ఒక్కరి కన్న సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు ఇంగ్లీషు హిందీ భాషల్లో రైతు గొప్పదనాన్ని, పండుగ విశిష్టత లను, తెలుపుతూ చేసిన ప్రసంగాలు




ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు శ్రీమతి పర్వీన్ సుల్తానా,ఉపాధ్యాయురాళ్ళు లక్ష్మ ప్రసన్న, నీలా, అనితా,సరస్వతీ శిరీషా నసరత్ ,నాజియా, సల్మా, జేఫీషా, లతీఫా, ఖాజా.తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి నుండి బీజేపీని పటిష్టం చెయ్యాలి

**: బీజేపీ క్రాంతి కిరణ్ ..**

**జోగులాంబ గద్వాల, జనవరి 20(,స్కై న్యూస్);** గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో శనివారం పట్టణంలోని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ బూత్ నిర్మాణ్ అభియాన్ జిల్లా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఎస్సి మోర్చా అధ్యక్షుడు క్రాంతి కిరణ్ హాజరయ్యారై మాట్లాడుతూసంస్థాగతంగా బలంగా ఉన్నప్పుడే ఎన్నికలలో మనం ఆశించిన ఫలితాలు వస్తాయి.గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఇవాళ బీజేపీ బలమైన శక్తిగా అవతరించడం వెనక బలమైన బూత్ ల నిర్మాణం ఉందని ఆయన గుర్తు చేశారు.పార్టీ ఆదేశం మేరకు పూర్తి స్థాయిలో బూత్ కమిటీలను వెయ్యాలని పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేశారు.బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చెయ్యాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అంది స్తున్న సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని చెప్పారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని నాయకత్వం సిద్ధంగా ఉండాలని కార్యకర్తలను సమయత్తం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి, శ్యాంరావ్, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ అక్కల రామదేవి, అసెంబ్లీ ఎన్నికల లో పోటీ చేసిన అభ్యర్థిలు బలిగేరా శివారెడ్డి, రాజా గోపాల్, జిల్లా కార్యదర్శి స్వప్న, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్ ,మండల అధ్యక్షులు ,ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు..

# కృష్ణవేణి ఉన్నత పాఠశాల భాగ్యనగర్ కాలనీలో పాఠశాల ఆవరణలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల భాగ్యనగర్ కాలనీలో పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు అందరూ పాఠశాల ప్రాంగణంలో అందమైన రంగు రంగుల రంగవల్లికలను ఎంతో చక్కగా నైపుణ్యంతో ఓర్పుతో తీర్చి దిద్దారు పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా పండగ ప్రాముఖ్యతను దాని వెనుక ఉన్న కథను పిల్లలందరికీ వివరించారు ప్రిన్సిపల్ మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే రోజును మకర సంక్రాంతి అంటారని తెలియ పరచారు రాళ్ళూ రప్పలూ లేకుండా ఒక పద్ధతిలో అలకబడిన నేల మేఘాలు లేని ఆకాశానికి సంకేతం ఒక పద్ధతిలో పెట్టబడు చుక్కలు రాత్రి వేళ కనిపించే నక్షత్రాలకు సంకేతం చుక్కలచుట్టూ తిరుగుతూ చుక్కలను గళ్ళలో ఇమిడ్చే ముగ్గు ఖగోళంలో ఎప్పటి కప్పుడు కనిపించే మార్పులకు సంకేతం ఎంత పెద్దదైనా చిన్నదైనా ముగ్గు మధ్య గడిలో పెట్టే చుక్క సూర్య స్థానానికి సంకేతమని వివరించారు ఈ పండగ మూడు రోజుల్లో జరుపుకొనే పండగ అని తెలియ పరచారు రంగోలి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు,...

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10:-** రంగారెడ్డి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గం లోని నాచారం రాఘవేంద్ర నగర్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు హైదరాబాద్ నాచారం రాఘవేంద్ర నగర్ లో ఉప్పల్ బిజెపి మహిళ మోర్చా కన్వీనర్ అంబాల అనితారెడ్డి సమీక్షంలో నాచారం డిజన్ ప్రధాన కార్యదర్శి ఉదయ్ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యేలు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్,బేతి సుభాష్ రెడ్డి, బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర నాయకురాలు శిల్పారెడ్డి మోర్చాహాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయాన్ని గుర్తు చేసుకుంటూ సంక్రాంతి పండుగను అంటే రంగుల పండుగ అని మహిళలు వేసిన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నారు మొదటి ముగ్గరికి బహుమతులు అందజేశారు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి



ఒక్క మహిళకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాగిడి మోహన్ రెడ్డి, చెల్లా అశోక్ ముదిరాజ్,ప్రకాష్, నవీన్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు

ఆదివారం 11 జనవరి 2026

# ఇప్పలపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు

**అన్నదాత సుఖీభవ రైతు బాగుంటే దేశం బాగుంటుంది**

**కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 10:–** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం, ఇప్పర్లపల్లి గ్రామంలోని వీఐపీ పాఠశాలలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా ముత్యాల ముగ్గులతో, భోగిమంటలతో, కనుమ కోలాహలంతో, చిన్నారుల సంక్రాంతి ఆటపాటలతో సంబరాలు అంబరాన్ని తాకాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి వైభోగాన్ని కళ్ళకు కట్టినట్టుగా చూపించిన చిన్నారులందరికీ, స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకి, స్కూల్ ప్రిన్సిపల్ వెంకటకృష్ణ గారికి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న తల్లులలో గెలుపొందిన విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు అన్నదాత రైతు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటకృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపి చీఫ్ ను సన్మానించిన కేంద్ర ప్రభుత్వ న్యాయవాదులు



**నారాయణపేట జనవరి 10: (స్కైన్యూస్)** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు,రాష్ట్ర బిజెపి సంస్థాగత కార్యదర్శి చంద్ర శేఖర్ తివారిలను శనివారం హైద్రాబాద్ పార్టీ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాదీ రఘువీర్ యాదవ్,సహాయ న్యాయవాదులు నందు నామాజీ,కూర్మన్న గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మన ప్యానెల్ విజయం సాధించేందుకు కృషి చేయాలని,అలాగే పాలమూరు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లను కోవడం చేసుకునేలా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు న్యాయవాదులు నర్సింహులు,రామచంద్రయ్య పాల్గొన్నారు.

# పండగలను సాంప్రదాయాల కనుగుణంగా నిర్వహించాలి...





**నాగర్ కర్నూల్ జనవరి 10( స్కై న్యూస్)** పండగలను కాలనీలలో నివసించే ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే విధంగా నిర్వహించుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలని ఈశ్వర్ కాలనీ సిండికేట్ సభ్యులు కోరారు శనివారం జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి ఫంక్షన్ హాలులో కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. కాలనీలో నివసించే మహిళలు పెద్ద ఎత్తున రంగవల్లుల పోటీలో పాల్గొని ప్రతిభను చాటారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రంగవల్లుల ద్వారా మహిళల్లో దాగి ఉన్న ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు అనంతరం కాలనీలో నివసిస్తూ ఇటీవల సర్పంచులుగా ఎన్నికైన నలుగురిని సన్మానించారు అనంతరం నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు

# శివ దీక్ష స్వాములకు అన్నప్రసాద పంపిణీ ...





**నాగర్ కర్నూల్ జనవరి 10( స్కై న్యూస్):**మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తి యుక్తంగా శివదీక్ష స్వీకరించిన శివ స్వాములకు జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా గల శివాలయంలో శనివారం నాడు నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచూకుల్లా రాజేష్ రెడ్డి అన్నప్రసాద పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికత కలిగి ఉండడం నేటి సమాజానికి ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు. ఆకారపు వంశీయులు, వారి కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం శివ స్వాములకు అన్నప్రసాద పంపిణీ మండల రోజులు పాటు ఏర్పాటు చేయడం ఎంతో పుణ్యకార్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజా ప్రతినిధులు ఆకారపు వంశీయులు విశ్వనాథం,శంకరయ్య ఓంకార్, శ్రీనాథ్,రమణ, ప్రసాద్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10:–** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వద్ద ఉన్న సంస్కృతి స్కూల్లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు పండుగ వాతావరణాన్ని పాఠశాలలోనే విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ రెహానా, చైర్మన్ శశిపాల్ రెడ్డి, డైరెక్టర్లు రఘునాథ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నరసింహులు గౌడ్ హాజరై మాట్లాడారు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ముందస్తు సంక్రాంతి సంబరాలకు మరింత శోభ చేకూర్చారు.

# విశ్వశాంతి మహాయాగానికి పోటెత్తిన భక్తజనం

శ్రీ కృష్ణ కాలచక్రం

88 వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో శనివారం రోజున యాగ ప్రాంగణానికి విచ్చేసిన అశేష హిందూ భక్త జన వాహిని

భక్తి పారవశ్యంలో గద్వాల



**జోగులాంబ గద్వాల, జనవరి 10(స్కై న్యూస్):**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో భక్తి వాతావరణం ఉప్పొంగింది. సంభరాల స్థలంలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ కాలచక్ర 88వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా కొనసాగింది. శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళ శాసనాలతో యాగ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మారుమోగింది.

**పోటెత్తిన భక్తవాహిని..**శనివారం సెలవు దినం కావడంతో జోగులాంబ గద్వాల జిల్లాతో పాటు పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది భక్తులు యాగశాలకు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూలైన్లలో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. యాగశాల చుట్టూ ప్రదక్షణలు చేస్తూ, హోమగుండాల నుంచి వెలువడిన పవిత్ర ధూమాన్ని స్వీకరించి పునీతులయ్యారు.

స్వామీజీ దివ్య ఆశీస్సులు.. ఈ సందర్భంగా స్వామీజీ భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు."ప్రపంచ శాంతి, మానవాళి క్షమం కోసం నిర్వహిస్తున్న ఈ కాలచక్ర మహాయాగంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం. సన్మార్గంలో నడుచుకుంటూ భగవత్ చింతనతో జీవించినప్పుడే నిజమైన మానసిక ప్రశాంతత లభిస్తుంది" అని పేర్కొన్నారు. వచ్చిన ప్రతి భక్తునికీ స్వామీజీ తన దివ్య మంగళ శాసనములను అందజేశారు.

**ఆధ్యాత్మిక శోభ..**

యాగ ప్రాంగణమంతా వేద పండితుల మంత్రోచ్చారణలు, భజన మండళ్ల కీర్తనలతో ఆధ్యాత్మిక కాంతిని సంతరించుకుంది. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వందలాది మంది స్వచ్ఛంద సేవకులు నిరంతరం పర్యవేక్షంచారు.

# ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయాన్ని చేవెళ్లలో ఏర్పాటు చేయాలి..

## బిజెపి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి డిమాండ్



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10:–** రంగారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి చేవెళ్ల డివిజన్ కార్యాలయాన్ని చేవెళ్ల పట్టణంలోనే ఏర్పాటు చేయాలని భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి, మాజీ అధ్యక్షుడు పాండురంగా రెడ్డి డిమాండ్ చేశారు ఈ మేరకు ఈ సందర్భంగా వారు ఒక ప్రకటన విడుదల చేశారు చేవెళ్ల డివిజన్‌కు సంబంధించిన ఆర్ అండ్ బి కార్యాలయం కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో కొనసాగుతుండటంతో స్థానిక ప్రజలకు ప్రజాప్రతినిధులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు చేవెళ్లలో డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రెండేళ్ల క్రితమే రూ.4.50 కోట్లను మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు అదేవిధంగా చేవెళ్లలోని ఆర్ అండ్ బి అతిథిగృహం శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో దాని స్థానంలో కొత్త భవనం నిర్మించేందుకు మరో రూ.4.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినా ఆ పనులు కూడా చేపట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు మొత్తంగా రూ.9 కోట్ల నిధులు మంజూరై ఉన్నప్పటికీ అవి వృథగా పడివుండటం ప్రజాధనానికి అన్యాయమన్నారు నిధులు ఉన్నా ఎందుకు పనులు ప్రారంభించడం లేదో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు వెంటనే ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయం, అతిథిగృహ భవనాల నిర్మాణ పనులను ప్రారంభించాలని భాజపా తరపున కోరుతున్నామని అతెల్లి అనంతరెడ్డి, మాజీ అధ్యక్షుడు పాండురంగా రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో అశోక్ చందు శ్రీకాంత్ రెడ్డి గణేష్ జైసింహా పాల్గొన్నారు.

# యువ శక్తి దేశానికి ఆస్థి...

**జాతీయ విద్య భారతి ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ మురళి మనోహర్**

**జర్నలిజం విలువల పై అవగాహన సదస్సు**










**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10:–** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం స్వామివివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక ప్రభుత్వ మాడల్ డిగ్రీ కళాశాల లో సమాజంలో జర్నలిజం విలువలు ప్రభావం అంశం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది స్వామివివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిధి, వక్త గా జాతీయ విద్య భారతి ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ మురళి మనోహర్ హాజరయ్యారు అనంతరం ప్రొఫెసర్ మురళి మనోహర్ మాట్లాడుతూ యువత దేశానికి భారం కావొద్దు అన్ని రంగాల్లో రాణించాలి అలాగే యువత చదువుతో పాటు సామజిక స్పృహ పెంచుకోవాలి, ఇంగ్లీష్ పై పట్టు సాధించాలి, జర్నలిజం వలన సామజిక చైతన్యం జరుగుతుంది అని,వివేకానంద ఆశయాలు యువతకు ఆదర్శం అని కోరారు అనంతరం పట్టణ సీనియర్ జర్నలిస్టులు ప్రహలాద్, శేఖర్ గౌడ్ లు సమాజంలో జర్నలిస్ట్ ల పాత్ర సేవలు ఎలా ప్రభావితం చేస్తాయి అని తెలిపారు అలాగే అతిధులకు స్వామివివేకానంద చిత్రపటాలను బహుకరించడం జరిగింది కార్యక్రమంలో స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపాద షార్వని, నాయకులు దుర్గాప్రసాద్,బోడ నర్సింహా, ఏబీవీపీ మల్లేష్ యాదవ్,భగత్ సింగ్ సేవా బృందం సభ్యులు లక్ష్మ నరసింహ, గౌతమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సింగ్ హెూమ్ స్కానింగ్ సెంటర్లు తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ డాక్టర్ తుకారామ్ రాథోడ్





**పాల్వంచ జనవరి 10( స్కై న్యూస్):**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ పాల్వంచ పట్టణంలోని గణేష్ నర్సింగ్ హెూమ్, పద్మావతి స్కానింగ్ సెంటర్, శ్రీరక్ష హాస్పిటల్ స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించడం జరిగినది. చట్ట విరుద్ధంగా స్కానింగ్లు చేసిన యెడల లింగ నిర్ధారణ నిషేధ చట్టం కింద శిక్ష అర్హులు అవుతారని ఆదేశించడం జరిగినది .కాబట్టి రిఫరల్ స్లిప్పు ఉన్నవారికి స్కానింగ్లు చేయాలని సూచించడం జరిగినది. ఆసుపత్రిని లోని వార్డులను, ఆపరేషన్ థియేటర్లను రక్త పరీక్ష కేంద్రాలను కూడా సందర్శించి వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మ, హెచ్ ఓ భద్రు, పాల్గొన్నారు.

# అయ్యవారిపల్లి గ్రామంలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం






**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 10:–** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఏబీవీ హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ గోటిక గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ గోటిక గోపాల్ రెడ్డి మాట్లాడుతూ యాంత్రికమయమైన జీవన విధానంలో ప్రజలు ఎల్లప్పుడూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చొరవ చూపాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శారీరక వ్యాయామం తదితర జాగ్రత్తలు తీసుకోవాలని అయ్యవారిపల్లి గ్రామం సర్పంచ్ గోటిక గోపాల్ రెడ్డి సూచించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ ఉచితంగా బిపి, షుగర్ చెక్ చేయడమైనది ఏబీవీ హాస్పిటల్ వైద్య బృందంచే (డా. ఆనంద్ కుమార్, మునీర్,అలేఖ్య) అందరికీ వైద్య సేవలు అందించడం జరిగింది ఉచితంగా మందులు పంపిణీ చేయడం అయినది అదేవిధంగా ఆసుపత్రికి సంబంధించి ప్రజలకు వైద్యానికి సంబంధించి గ్రామస్తులందరికీ ఉచితంగా హెల్త్ కార్డు ద్వారా ఏబీవీ హాస్పిటల్ లో తక్కువ ఖర్చుతో అన్ని వైద్య సేవలు అందించే విధంగా అందరికీ హెల్త్ కార్డు పంపిణీ చేయడం జరిగింది.

# రోజుకో యాపిల్ తింటే ఎన్నో బెనిఫిట్స్ అనుకుంటున్నారా..?



ప్రస్తుతం మార్కెట్‌లో లభించే బెండకాయలు, ఆపిల్స్‌పై రసాయనాలు, స్ప్రేలు వాడుతున్నారని ప్రముఖ ఆర్గానిక్ వ్యవసాయదారుడు సతీష్ బాబు గద్దె వెల్లడించారు. బ్రోమైడ్ వంటివి కూరగాయలు, పండ్లపై ఉపయోగించి తాజాగా కనిపించేలా చేస్తున్నారని తెలిపారు. ఈ పద్ధతులు వినియోగదారుల ఆరోగ్యానికి హానికరం అని ఆయన హెచ్చరించారు. ఆహార కల్తీ ప్రస్తుత సమాజంలో ఒక తీవ్రమైన సమస్యగా మారింది. పాలు, కూరగాయలు, పండ్ల వంటి నిత్యవసర వస్తువులలో రసాయనాల వాడకం గురించి ప్రముఖ ఆర్గానిక్ వ్యవసాయదారుడు సతీష్ బాబు గద్దె ఇటీవల వివరించారు. పశువులకు హార్మోనల్ ఇంజెక్షన్లు ఇవ్వడం వల్ల అవి మనుషుల ఆరోగ్యంపై ఎంతవరకు ప్రభావం చూపుతాయో ఆయన ప్రశ్నించారు. పాలు వంటి ఉత్పత్తులకు వినియోగదారులు తక్కువ ధర చెల్లించడానికి మొగ్గు చూపడం వల్ల, ఉత్పత్తిదారులు అనైతిక పద్ధతులకు పాల్పడుతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. పాలకు అధిక ధర ఉంటే, ఉత్పత్తిదారులు సహజసిద్ధమైన పద్ధతులను అనుసరించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కూరగాయల విషయంలో, బెండకాయలను ఉదాహరణగా తీసుకున్నారు. గతంలో ముదిరిన బెండకాయలు విరిస్తే విరిగిపోకపోయేవని, కానీ ఇప్పుడు మార్కెట్‌లో ఎంత లావుగా ఉన్నా అన్ని బెండకాయలు లేతగా, తాజాగా కనిపిస్తాయని తెలిపారు. దీనికి కారణం కోసే ముందు వాటిపై ఒక రకమైన స్ప్రే చేయడం అని ఆయన వెల్లడించారు. ఈ స్ప్రే చేసిన తర్వాత ముదిరిన బెండకాయలు కూడా లేతగా మారి, సులువుగా విరిగిపోతాయని వివరించారు. ఈ ప్రక్రియలో స్ప్రే చేసిన బెండకాయలు ఒక రోజు తర్వాత కోసి, హోల్‌సేల్‌కు, ఆపై రిటైల్‌కు వస్తాయని, అప్పటికే వాటిలో రసాయనాలు ఇమిడి ఉంటాయని ఆయన హెచ్చరించారు. పండ్ల విషయానికి వస్తే, ఆపిల్స్‌ను ఉదాహరణగా చూపారు. పోలాండ్ నుంచి ఒక నెల రోజుల ప్రయాణం తర్వాత కూడా చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన ఆపిల్స్ పాడవకుండా తాజాగా ఉన్నాయని ఆయన స్నేహితుడు చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఇవి మన లోకల్ మార్కెట్లకు వచ్చి, వినియోగదారుల ఇళ్లలో కూడా ఐదారు రోజులు తాజాగా ఉంటాయని అన్నారు. దీనికి కూడా కూరగాయలపై వాడే రసాయనాల లాంటి స్ప్రేలే కారణమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, కూరగాయలు, పండ్లపై వాడే రసాయనాలలో "బ్రోమైడ్" ఒకటి అని ఆయన స్పష్టం చేశారు. ఎలుకలను చంపడానికి వాడే బ్రోమైడ్ రసాయనాన్ని కూరగాయలు, పండ్లపై కొడుతున్నారని ఆయన తెలిపారు.

# మునగ ఈ వ్యాధుల పాలిట బ్రహ్మాస్త్రం..



మునగలో ఎన్నో పోషకాలతోపాటు.. ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. మునగ మొక్క, వేర్లు, మునక్కాయలు, ఆకులు, పువ్వులు అన్నీ పవర్‌ఫులే.. అందుకే.. వీటిని రెగ్యులర్ గా తీసుకుంటే.. ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా దాదాపు అన్ని సీజన్లలో లభించే.. మునగలో ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. మునగలో ఎన్నో పోషకాలతోపాటు.. ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. మునగ మొక్క, వేర్లు, మునక్కాయలు, ఆకులు, పువ్వులు అన్నీ పవర్‌ఫులే.. అందుకే.. వీటిని రెగ్యులర్ గా తీసుకుంటే.. ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా దాదాపు అన్ని సీజన్లలో లభించే.. మునగలో ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి.. మునగకాయ, మునగ ఆకులు.. దేనికదే ప్రసిద్ధి.. వీటిని సూప్ గా లేదా.. కూరగా, పప్పులో వేసుకుని తినవచ్చు.. ఇంకా జ్యూస్ గా కూడా తాగొచ్చు.. మునగాకులను ఆయుర్వేదం ప్రకారం.. తీసుకుంటే.. ఎన్నో సమస్యలను దూరం చేయొచ్చంటున్నారు నిపుణులు.. మునగ మొక్క దాని వేర్ల నుండి పువ్వుల వరకు ఔషధ గుణాలతో నిండిన మొక్క అని.. ఇది అనేక వ్యాధులను సులభంగా నయం చేయగలదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే.. మునగ ఆకులను పోషకాల పవర్‌హౌస్ గాపిలుస్తారు. కేవలం 100 గ్రాముల మునగాకులలో నారింజ కంటే ఏడు రెట్లు ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఈ ఆకు ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో ఇది చూపిస్తుంది. మునగాకులలో మెగ్నీషియం, మాంగనీస్, విటమిన్లు ఐ, ఇ కూడా పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకులలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.. కేలరీలు ఉండవని పేర్కొంటున్నారు. టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతుంటే మునగ మొక్క వేర్లను నీటిలో మరిగించి తాగితే ఫలితాలు కనిపిస్తాయి. తీవ్రమైన తలనొప్పి ఉంటే మునగాకులను బాగా నలిపి తలకు పట్టిస్తే తలనొప్పి క్రమంగా తగ్గిపోతుంది. మునగ మొక్క వేరు ఆరోగ్యానికి చాలా మంచిది.. మీకు గొంతు నొప్పి ఉంటే, మీరు దాని వేళ్ళతో కషాయం తయారు చేసి, నొప్పి నుండి ఉపశమనం పొందడానికి పుక్కిలించవచ్చు. మీరు దాని ఆకులను నమలడం ద్వారా మీ చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు.

## చింతపండు తినే అలవాటు ఉందా?



పుల్లని, తీపి కలగలిసిన రుచితో ఉండే చింతపండు వంటలకు దట్టిస్తే తినడానికి రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. చింతపండును సాధారణంగా దాని వాసన, రుచి కోసం పలు వంటలలో ఉపయోగిస్తాం. ప్రతి ఇంటి వంటగదిలో వంటకు ఉపయోగించే రకరకాల పదార్థాలు ఉంటాయి. ఇందులో చింతపండు ఒకటి. చాలా మందికి ఈ పేరు వినగానే నోరు ఊరడం సహజం. పుల్లని, తీపి కలగలిసిన రుచితో ఉండే చింతపండు వంటలకు దట్టిస్తే తినడానికి రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. చింతపండును సాధారణంగా దాని వాసన, రుచి కోసం పలు వంటలలో ఉపయోగిస్తాం. వంటల్లో కాకుండా కొంతమందికి చింతపండు పచ్చిగానే తినడం మహా ఇష్టం. చింతపండులో యాంటీఆక్సిడెంట్లు, ఫైటోకెమికల్స్, విటమిన్లు ం, అ, ఇ, ఐ, ః6, మెగ్నీషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్ వంటి ముఖ్యమైన పోషకాలు దండిగా ఉంటాయి. ఇవి శరీరాన్ని వివిధ ఆరోగ్య సమస్యల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. చింతపండు తినడం వల్ల చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. బరువు తగ్గడంలోనూ ఉపయోగపడుతుంది. తద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చింతపండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బలమైన రోగనిరోధక వ్యవస్థ శరీరాన్ని అన్ని కాలాల్లో ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. కానీ దాని వినియోగం ఎల్లప్పుడూ మితంగానే ఉండాలి. ముఖ్యంగా పీరియడ్స్ సమయంలో మహిళలు అనుభవించే అసౌకర్యానికి చింతపండు ఎంతో మేలు చేస్తుంది. ఇది ఋతు తిమ్మిరి నుంచి ఉపశమనం పొందడంలో, శరీరంలో ఒఆఒ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, ఊఆఒ కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాదు ఇది రక్తపోటు, హృదయ స్పందన రేటును నియంత్రించడంలో, శరీర ద్రవాలను సమతుల్యం చేయడంలో కూడా ఉపయోగపడుతుంది.

# బరువు తగ్గాలనే ఆరాటంలో లేనిపోని సమస్యలు తెచ్చుకోకండి!



ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగిన తర్వాత చాలామంది ఇప్పుడు కొత్త రకమైన డైట్ పద్ధతులను అనుసరిస్తున్నారు. అందులో ప్రధానంగా వినిపిస్తున్న పేరు 'ఫైబర్ మాక్సింగ్'. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌కు చెక్ పెట్టాలన్నా, జీర్ణక్రియ మెరుగుపడాలన్నా పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని అందరూ భావిస్తుంటారు. అతి సర్వత్ర వర్జయేత్ అన్నట్లుగా.. ఏదైనా హద్దు దాటితే అది అమృతంలా కాకుండా విషంలా మారుతుంది. పీచు పదార్థాల విషయంలోనూ ఇదే జరుగుతోంది. గట్ ఆరోగ్యం కోసం అతిగా ఫైబర్ తీసుకోవడం వల్ల ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువగా ఉంటాయని తాజా పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రకారం, వయస్సును బట్టి మనం తీసుకునే ఫైబర్ పరిమాణం మారుతుండాలి. పెద్దలు రోజువారీ ఆహారంలో సుమారు 30 గ్రాముల పీచు పదార్థం ఉండేలా చూసుకోవాలి. 15 ఏళ్లలోపు పిల్లలకు 20 గ్రాములు, మూడేళ్లలోపు చిన్నారులకు కేవలం 15 గ్రాముల ఫైబర్ సరిపోతుంది. అంతకంటే ఎక్కువ తీసుకుంటే శరీరంలోని సున్నితమైన జీర్ణ వ్యవస్థపై తీవ్రమైన ఒత్తిడి పడుతుంది. అతిగా పీచు పదార్థాలు తీసుకోవడం వల్ల పేగుల్లో చికాకు కలగడం, కడుపు బిగుతుగా ఉండటం వంటి ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యంగా ఫైబర్ ఎక్కువైనప్పుడు తగినంత నీరు తాగకపోతే మలబద్ధకం సమస్య మరింత జటిలమవుతుంది. అంతేకాకుండా, ఆహారంలోని క్యాల్షియం, ఐరన్, జింక్ వంటి కీలక పోషకాలను శరీరం గ్రహించకుండా ఈ ఫైబర్ అడ్డుకుంటుంది. దీనివల్ల బరువు విపరీతంగా తగ్గడంతో పాటు పేగుల్లో అడ్డంకులు కూడా ఏర్పడే ప్రమాదం ఉంది. ఫైబర్ మాక్సింగ్ డైట్ పాటించేవారు కొన్ని ముఖ్యమైన సూచనలు పాటించడం అవసరం. ఒకేసారి కాకుండా ఆహారంలో ఫైబర్ పరిమాణాన్ని క్రమంగా పెంచుకుంటూ పోవాలి. అప్పుడే జీర్ణాశయం ఆ మార్పుకు అలవాటు పడుతుంది. పీచు పదార్థాలు తీసుకున్నప్పుడు ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. లేకపోతే కడుపులో తిమ్మిర్లు వచ్చే అవకాశం ఉంటుంది. కృత్రిమ ఫైబర్ పౌడర్లకు బదులుగా పండ్లు, కూరగాయలు, చిక్కుళ్లు, తృణధాన్యాలను ఎంచుకోవాలి.







# చికెన్‌లో పెరుగు వేసి వండుతున్నారా?

నాన్ వెజ్ అంటే ఇష్టపడని వారు ఎవరు ఉంటారు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా చికెన్ వండుకొని తింటారు. ఇక చికెన్ చాలా టేస్టీగా ఉండటం కోసం అందులో వివిధ రకాల ఇగ్రీడియన్స్ వేస్తారు. ముఖ్యంగా, చాలా మంది చికెన్‌లో పెరుగు వేసి వండుతుంటారు. కానీ చికెన్‌లో పెరుగు వేసి వండటం అస్సలే మంచిది కాదు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు చాలా మంది ఎంతో ఇష్టంగా చికెన్ తింటుంటారు. కొంత మంది చికెన ఫ్రై, మరికొంత మంది చికెన్ బిర్యానీ చేసుకొని తింటుంటారు. ఇక మంచి టేస్ట్, కర్రీ చిక్కగా, చాలా టేస్టీగా ఉండటం కోసం కొందరు పెరుగు కలుపుతుంటారు. అయితే ఇలా చేయడం వలన అనారోగ్య సమస్యలు దరిచేరే ప్రమాదం ఉన్నదంట. పెరుగు చల్లటి, పుల్లటి స్వభావం కలిగి ఉంటుంది. చికెన్ వేడి స్వభావంతో ఉంటుంది. అందువలన ఈ రెండింటి కలిపి తినడం వలన కడుపు సమస్యలు వస్తాయంట. ముఖ్యంగా అజీర్ణం, కడుపు నొప్పి, గుండెల్లో మంట వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నదంట. అంతే కాకుండా పెరుగులో ఉండే యాసిడ్స్, చికెన్‌లో ఉండే ప్రోటీన్‌తో కలవడం, అలాడే, చికెన్, పెరుగు కలిపి తినడం వలన కొంత మందికి విరేచనాల వంటి సమస్యలు, ఆహారం తినాలనిపించకపోవడం వంటి సమస్యలు ఎదురు అవుతాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు ఈ కాంబినేషన్ తినడం చాలా ప్రమాదకరం అంటున్నారు ఆయుర్వేద నిపుణులు.

ఇవే కాకుండా చర్మ సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉన్నదంట. చర్మంపై దుద్దర్లు, దురద, అలెర్జీ వంటి సమస్యలు తలెత్తుతాయి. అంతేకాకుండా కొంత మందిలో ఇది అధిక బరువు, వాతానికి కూడా కారణం అవుతుంది. అందువలన వీలైనంత వరకు చికెన్‌లో పెరుగు వేయకపోవడమే మంచిదంట. ఒక వేళ మీరు చికెన్‌లో పెరుగు వేసి వండాలి? ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకూడదు అంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంట. ముఖ్యంగా చికెన్‌లో పెరుగు వేయాలి అనుకుంటే అది ఎక్కువ పుల్లగా లేకుండా చూసుకోవాలి. అలాగే మ్యారినేషన్ చాలా తక్కువ సేపు చేయాలంట.

## బిజినెస్

### వెండి నగలకూ హాల్‌మార్క్?



ప్రస్తుతం బంగారు ఆభరణాలకే ఉంటున్న హాల్‌మార్క్.. ఇకపై వెండి నగలకూ రాబోతున్నదా? అంటే అవుననే సంకేతాలనే ఇస్తున్నాయి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) వర్గాలు. తప్పనిసరి హాల్‌మార్కింగ్ విధానం కిందికి వెండి ఆభరణాలు, కళాఖండాలను తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నది మరి. గత ఏడాది మొదలు దేశ, విదేశీ మార్కెట్లలో వెండి ధరలు దూసుకుపోతున్న విషయం తెలిసిందే. కిలో ఆల్‌టైమ్ హైకి చేరి రూ.2,56,000 పలికింది. ఈ నేపథ్యంలోనే మోసాలకు చెక్ పెట్టేలా వినియోగదారుల రక్షణార్థం వెండి నగలకూ హాల్‌మార్కింగ్ విధానాన్ని అవలంబించాలని చూస్తున్నట్టు బీఐఎస్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. నిజానికి సిల్వర్ హాల్‌మార్కింగ్ స్వచ్ఛంద ప్రాతిపదికన ఇప్పటికే దేశీయంగా అమల్లో ఉన్నది. అయితే పరిశ్రమ మాత్రం సిల్వర్ హాల్‌మార్కింగ్‌ను తప్పనిసరి చేయాలని డిమాండ్ చేస్తూ వస్తున్నది. కాగా, రెగ్యులేటరీ, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించామని బీఐఎస్ డైరెక్టర్ జనరల్ సంజయ్ గార్గ్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వెండికి అత్యంత ఆదరణ ఉన్న దేశాల్లో భారత్ కూడా ఒకటి.

### ఎనిమిదేళ్ల తర్వాత ఎయిరిండియా చేతికి డ్రీమ్‌లైనర్



టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా కొనుగోళ్లు జరిపిన విమానాలు ఒక్కొక్కొటిగా అందుబాటులోకి వస్తున్నాయి. తాజాగా బోయింగ్‌కు చెందిన 787-9 విమానం సంస్థ చెంతకు చేరింది. దాదాపు 8 ఏళ్ల తర్వాత డ్రీమ్‌లైనర్ విమానం ఎయిరిండియా ఫ్లీట్‌లో చేరడం గమనార్హం. ప్రైవేటీకరణ తర్వాత ఇదే తొలి డ్రీమ్‌లైనర్ కావడం విశేషం. జనవరి 7న సియాటెల్‌లోని తన ప్లాంట్ నుంచి బోయింగ్ ఈ విమానాన్ని డెలివరీ చేయగా... ఎయిరిండియా అందుకుంది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తనిఖీల అనంతరం ప్రయాణానికి అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్నప్పుడు 2017 అక్టోబర్‌లో చివరి డ్రీమ్‌లైనర్ ఎయిరిండియాలో చేరింది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత మరో డ్రీమ్‌లైనర్ కంపెనీకి చేరింది. సంస్థ అవసరాలకు అనుగుణంగా ఈ డ్రీమ్‌లైనర్‌ను బోయింగ్ రూపొందించింది. దీంట్లో ఎకానమీ, ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ తరగతులు ఉండనున్నాయి. ఎయిరిండియాను కొనుగోలు చేసిన తర్వాత 2023లో 350 ఎయిర్‌బస్, 220 బోయింగ్ విమానాలకు టాటా గ్రూప్ ఆర్డర్ పెట్టిన సంగతి తెలిసిందే. అందులో 51 నారో బాడీ విమానాలు డెలివరీ కాగా.. తొలి వైడ్ బాడీ విమానం డెలివరీ అయ్యింది. ప్రస్తుతం ఎయిరిండియా వద్ద 300 విమానాలున్నాయి. 185 ఎయిరిండియా నడుపుతుండగా.. మిగిలినవి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ నిర్వహిస్తోంది. మరికొన్ని డ్రీమ్‌లైనర్లు ఈ ఏడాదిలోనే అందుబాటులోకి రానున్నట్లు ఎయిరిండియా వర్గాలు చెబుతున్నాయి.

# బీమా కంపెనీల కక్కుర్తి!




బీమా కంపెనీలు వ్యాపార కక్కుర్తితో ప్రజలను తప్పుదోవ పట్టించి భారీగా మోసపూరిత పాలసీలను అంటగడుతున్నాయి. వ్యక్తుల అవసరాలకు సరిపడని, నియమ, నిబంధనలు, షరతులు గురించి పూర్తిగా వివరించకుండా కేవలం ప్రయోజనాల గురించే చెబుతూ తప్పుడు పాలసీలను (మిస్ సెల్లింగ్) విక్రయిస్తోన్నాయి. ఇవి ఏడాదికేడాదికి పెరగడం గమనార్హం. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) 2024-25 రిపోర్ట్ ప్రకారం.. 2023-24లో జీవిత బీమా కంపెనీలకు వ్యతిరేకంగా 1,20,726 ఫిర్యాదులు నమోదయ్యాయి. 2024-25లోనూ ఇదే స్థాయిలో 1,20,429 ఫిర్యాదులు వచ్చాయి. కాగా.. బీమా కంపెనీల అనైతిక వ్యాపార విధానాలపై ఫిర్యాదులు 26,667కు పెరిగాయి. 2023-24లో 23,335 అనైతిక ఫిర్యాదులు నమోదయ్యాయి. గతేడాది మొత్తం ఫిర్యాదుల్లో అనైతిక వ్యాపార పద్ధతులకు సంబంధించినవి 19.33 శాతం నుంచి 22.14 శాతానికి పెరిగాయని ఐఆర్‌డీఏఐ వెల్లడించింది. పలు బ్యాంక్‌లు, బీమా ఏజెంట్ల ద్వారా మిస్ సెల్లింగ్ పాలసీ విక్రయాలు జరుగుతున్నాయి. "అనైతిక బీమా పాలసీ విక్రయాలను నిరోధించేందుకు గాను తగిన విధానాలను అమలు చేయాలని బీమా సంస్థలకు సూచించాం. పాలసీదారునకు అనుకూలమైనా ప్లాన్‌ను అంచనా వేయడం, పంపిణీ ఛానల్ వ్యాప్తంగా కొన్ని నియంత్రణలు అమలు చేయడం, మిస్ సెల్లింగ్‌పై ఫిర్యాదుల పరిష్కారానికి ప్రణాళిక రూపొందించాలని.. తప్పుడు పాలసీల విక్రయానికి మూల కారణాలను గుర్తించేందుకు అధ్యయనం చేయాలని సూచించాము." అని ఐఆర్‌డీఏఐ తన నివేదికలో పేర్కొంది. 2024-25 సంవత్సరానికి జీడిపిలో బీమా రంగం వాటా 3.7 శాతంగా ఉందని ఐఆర్‌డీఏఐ తెలిపింది. ఇది ప్రపంచ సగటు 7.3 శాతం కంటే చాలా తక్కువ. 2024-25లో ఐఆర్‌డీఏఐ గ్రివెన్స్ కాల్ సెంటర్, బీమా బరోసాకు మొత్తంగా 2.57 లక్షల కాల్స్ వచ్చాయని తెలిపింది. ఇందులో 1.20 లక్షలు జీవిత బీమా, 1.37 లక్షల కాల్స్ వైద్య, సాధారణ బీమా అనుమానాలు, ఫిర్యాదులకు సంబంధించినవి ఉన్నాయి.

## రహస్య సమాచారం లీక్.. 'బ్యాంక్ ఆఫ్ అమెరికా'కు సెబీ నోటీసులు..!

భారత స్టాక్ మార్కెట్లకు చెందిన ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిబంధనలను బ్యాంక్ ఆఫ్ అమెరికా ఉల్లంఘించిందని మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఆరోపించింది. ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థ స్టాక్ విక్రయాలకు సంబంధించిన డీల్ వేళ రహస్య సమాచారాన్ని లీక్ చేసిందని పేర్కొంది. అంతేగాక, ఈ వ్యవహారంపై దర్యాప్తును పక్కదోవ పట్టించే ప్రయత్నం చేసిందంటూ బ్యాంక్ ఆఫ్ అమెరికా కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. గత నవంబరులోనే ఈ నోటీసులను జారీ చేయగా.. తాజాగా ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ కథనం వెల్లడించింది. 2024 మార్చిలో ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ అసెట్ మేనేజ్‌మెంట్ స్టాక్ విక్రయాలకు సంబంధించిన లావాదేవీలను భారత్‌లోని బ్యాంక్ ఆఫ్ అమెరికా నిర్వహించింది. ఈ విక్రయాల విలువ దాదాపు 177 మిలియన్ డాలర్లు. ఆ సమయంలో స్టాక్ ధర, ఇతర రహస్య వివరాలను బ్యాంకు డీల్ టీమ్.. ఉద్యోగులు, ఇన్వెస్టర్లతో పంచుకుందని ఓ ప్రజావేగు ఆరోపించారు.



దీంతో బ్యాంక్ ఆఫ్ అమెరికా అంతర్గత దర్యాప్తు జరిపి.. ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని పేర్కొంది. ఈ క్రమంలోనే ఈ వ్యవహారంపై సెబీ దర్యాప్తు చేపట్టగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ డీల్ విషయంలో అంతర్గత నైతిక కట్టుబాట్లను విస్మరించి బ్యాంక్ ఆఫ్ అమెరికా డీల్ టీమ్ రహస్య సమాచారాన్ని బయటపెట్టిందని సెబీ పేర్కొంది. వాస్తవాలను దాచి.. తప్పుడు స్టేట్‌మెంట్లతో దర్యాప్తును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిందని ఆరోపించింది. అయితే, దీనిపై బ్యాంక్ ఆఫ్ అమెరికా గానీ.. సెబీ గానీ ఇంతవరకూ స్పందించలేదు. మరోవైపు, ఈ వ్యవహారంపై సెటిల్‌మెంట్‌కు సెబీ వద్ద బ్యాంక్ ఆఫ్ అమెరికా అప్లికేషన్ దాఖలు చేసినట్లు సమాచారం.

# శ్రీలంక మాస్టర్ మైండ్.. వరల్డ్‌కప్ విన్నింగ్ కోచ్‌తో ఒప్పందం

టీ20 ప్రపంచ కప్ 2026కు ముందు శ్రీలంక క్రికెట్ బోర్డు (రూజ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మెగా టోర్నీ కోసం తమ జట్టు బ్యాటింగ్ కోచ్‌గా భారత మాజీ క్రికెటర్ విక్రమ్ రాథోర్‌ను ఎస్ఎల్‌సీ నియమించింది. టీ20 వరల్డ్‌కప్ టోర్నీకి శ్రీలంక జట్టును సన్నద్ధం చేసేందుకు విక్రమ్ రాథోర్‌ను కన్సల్టెన్సీ ప్రాతిపదికన బ్యాటింగ్ కోచ్‌గా నియమించాము అని లంక క్రికెట్ బోర్డు ఒక ప్రకటనలో పేర్కొంది. రాథోర్ జనవరి 18న లంకతో జట్టుతో కలవనున్నాడు. ప్రపంచ కప్ ముగిసే వరకు జట్టుతోనే ఉండనున్నాడు. విక్రమ్‌కు కోచ్‌గా అపారమైన అనుభవం ఉంది. . 2019 సెప్టెంబర్ నుంచి 2024 జూలై వరకు భారత బ్యాటింగ్ కోచ్‌గా చేశారు. భారత్ 2024 టీ20 ప్రపంచ కప్ గెలవడంలోఅతడు కీలక పాత్ర పోషించాడు. బీసీసీఐ లెవల్ 3 కోచ్‌గా కొనసాగాడు. అతడు ప్రస్తుతం ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టుకు లీడ్ అసిస్టెంట్ కోచ్‌గా




కూడా పనిచేస్తున్నాడు. కాగా శ్రీలంక ఇప్పటికే భారత మాజీ ఫస్ట్ క్లాస్ క్రికెటర్ రామకృష్ణన్ శ్రీధర్‌ను తమ ఫీల్డింగ్ కోచ్‌గా నియమించింది. రాథోర్ భారత బ్యాటింగ్ కోచ్‌గా ఉన్న సమయంలోనే ఫీల్డింగ్ కోచ్‌గా శ్రీధర్ పనిచేశాడు. శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రపంచ కప్ లక్ష్యంగా భారత కోచింగ్ అనుభవాన్ని ఉపయోంచుకుంటుంది. అదేవిధంగా లెజెండరీ బౌలర్ లసిత్ మలింగ కూడా ఫాస్ట్ బౌలింగ్ కన్సల్టెంట్‌గా సేవలందించనున్నాడు. కాగా ఈ పొట్టి ప్రపంచకప్‌కు శ్రీలంక, భారత్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. శ్రీలంక తమ లీగ్ మ్యాచ్‌లన్నింటని స్వదేశంలోనే ఆడనుంది. ఫిబ్రవరి 7 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది.

## మొన్నటివరకూ కోమాలో.. మృత్యుంజయుడిగా తిరిగొచ్చిన ఆస్ట్రేలియా దిగ్గజం..!

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డామిన్ మార్టిన్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ప్రాణాంతకమైన 'మెనింజిటిస్'తో బాధ పడుతున్న మార్టిన్ కోమా నుంచి బయటపడడమే కాదు.. దవాఖాన నుంచి ఇంటికొచ్చేశాడు. చావు అంచుల దాకా వెళ్లొచ్చిన ఈ మాజీ ఆటగాడి ఆరోగ్యం మెరుగుపడడంతో గురువారం వైద్యులు ఆస్పత్రి నుంచి పంపించేశారు. దాంతో.. మృత్యుంజయుడిలా తిరగొచ్చిన అతడిని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. అసలేం జరిగిందంటే.. 54 ఏళ్లున్న డామిన్ మార్టిన్ ప్రాణాంతకమైన మెనింజిటిస్ వ్యాధితో పోరాడుతున్నాడు. తీవ్ర అనారోగ్యానికి గురైన మార్టిన్‌ను డిసెంబర్ 26న గోల్డ్ కోస్ట్‌లోని ఆస్పత్రిలో చేర్పించారు. మెదడు చుట్టున్న పొరలు వాపు, ఇన్‌ఫెక్షన్ కారణంగా అతడు బతికిబట్టకట్టడం కల్లే అనుకున్నారంతా. కానీ, అద్భుతం జరిగింది. అనూహ్యంగా అతడు ఇండ్యూస్డ్ కోమా నుంచి బయటపడ్డాడు. ఐసీయూలో చికిత్స అందించిన డాక్టర్లు.. మరో వార్డుకు మార్చారు. గురువారం డిశ్చార్జి చేసి ఇంటికి పంపించారు. మార్టిన్ ఆరోగ్యంపై అతడి స్నేహితుడు, మాజీ ఓపెనర్ ఆడం గిల్‌క్రిస్ట్ 'కోడ్ స్పోర్ట్స్'తో మాట్లాడాడు. 'మార్టిన్ విషయంలో అద్భుతం జరిగిందని చెప్పాలి. వైద్యానికి అసాధారణంగా స్పందించిన మార్టిన్ కోమా నుంచి బయటకొచ్చాడు. స్పృహలోకి వచ్చిన అతడు మాట్లాడడమే కాదు అందర్నీ గుర్తు పట్టాడు. దాంతో.. వైద్యులు అతడిని ఐసీయూ నుంచి మరో వార్డుకు మార్చారు. అతడు మరింత వేగంగా కోలుకోవడంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఈ కష్ట కాలంలో అభిమానులు చూపిన ప్రేమ, అందించిన దీవెనలు, ఆర్థిక సాయానికి అతడి భార్య అమంద కృతజ్ఞతలు చెబుతోంది' అని గిల్‌క్రిస్ట్ తెలిపాడు. ఆసీస్ వెటరన్ ఆటగాడైన మార్టిన్ 1992లో వెస్టిండీస్‌పై టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అనతికాలంలోనే తన విధ్వంసక ఆటతో జట్టులో కీలక ప్లేయర్‌గా ఎదిగిన అతడు.. 1999, 2003లో ప్రపంచకప్ గెలుపొందిన జట్టులో



సభ్యుడు. 67 టెస్టులు, 208 వన్డేలు ఆడాడు. భారత్ పర్యటనలో 2-1తో ఆసీస్ సిరీస్ గెలుపొందడంలో అతడి పాత్రే కీలకం.

## స్పోర్ట్స్

### యాషెస్ సిరీస్‌లో ఆసీస్ ఘన విజయం



యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా ఘనంగా ముగించింది. స్వదేశంలో జరిగిన 2025-2026 ఐదు టెస్టుల యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా 4-1 తేడాతో కైవసం చేసుకుంది. సిడ్నీ వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ద్వారా ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఉస్మాన్ ఖవాజాకు(ఖంఝఖఅ ఖష్ట్రుఘుఝుయిఖు)సిరీస్ విజయంతో ఘనమైన వీడ్కోలు పలికింది. కాగా, రోండో ఇన్నింగ్స్‌లో 302/8తో ఐదో రోజు అటను కొనసాగించిన ఇంగ్లాండ్ 342 రన్స్‌కు ఆలౌటైంది. దీంతో ఇంగ్లాండ్ నిర్దేశించిన 160 పరుగుల లక్ష్యన్ని ఆసీస్ కేవలం 5 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఛేదనలో ఆస్ట్రేలియా ఓపెనర్లు ట్రావిస్ హెడ్(29), జాక్ వెదర్‌లాండ్(34) శుభారంభాన్నిచ్చారు. తదతనంతరం వచ్చిన బ్యాటర్లు లబుషేన్(37) మినహా ఎవరు రాణించలేదు. కెప్టెన్ స్టీవ్ స్మిత్(12), కెరీర్‌లోనే చివరి మ్యాచ్ ఆడుతున్న ఉస్మాన్ ఖవాజా(6) నిరాశపరిచారు. అలెక్స్ కేరీ(16), కామెరూన్ గ్రీన్(22) నాటౌట్‌గా నిలిచి విజయాన్ని అందించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్(3/42) రాణించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్384, ఆసీస్ 567 రన్స్‌కు అలౌటయ్యాయి. 26 వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో(163) మెరిసిన ట్రావిస్ హెడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు.



## చిరంజీవి-వెంకటేష్ స్పెషల్ ఇంటర్వ్యూ ..
## 'మన శంకర్ వరప్రసాద్ గారు'పై హైప్ డబుల్

టాలీవుడ్‌లో దశాబ్దాలుగా స్టార్‌డమ్‌ను నిలబెట్టుకున్న సీనియర్ హీరోలుగా మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అభిమానులు ఎప్పటి నుంచో వీరిద్దరిని ఒకే ఫ్రేమ్‌లో చూడాలని కోరుకుంటున్న విషయం తెలిసిందే. ఆ కలను నిజం చేస్తూ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'మన శంకర్ వరప్రసాద్ గారు' చిత్రంలో వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందిన ఈ సినిమా జనవరి 12న సంక్రాంతి స్పెషల్‌గా థియేటర్లలోకి రానుంది. విడుదల సమయం దగ్గర పడటంతో ప్రమోషన్స్‌ను మరింత వేగవంతం చేసిన చిత్ర బృందం, తాజాగా చిరంజీవి వెంకటేష్ కాంబినేషన్‌లో ఒక ప్రత్యేక ఇంటర్వ్యూను ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ ఇంటర్వ్యూ ఈ రోజే జరగనుందని సమాచారం. ఈ కార్యక్రమానికి దర్శకుడు అనిల్ రావిపూడి లేదా యంగ్ హీరో తేజ సజ్జ హోస్ట్‌గా వ్యవహరించే అవకాశాలున్నాయని టాక్. ఇండస్ట్రీలో అరుదుగా కనిపించే ఈ సీనియర్ స్టార్ జోడీ ఒకే వేదికపై మాట్లాడటం అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని రేపుతోంది. ఈ ఇంటర్వ్యూలో సినిమా విశేషాలతో పాటు, చిరంజీవి వెంకటేష్ మధ్య ఉన్న స్నేహం, కెరీర్ మైలురాళ్లు, సరదా సంఘటనలు చర్చకు వచ్చే అవకాశముందని అంచనా. వీరిద్దరి మాటలు, అనుభవాలు వినేందుకు అభిమానులు గంటల లెక్కన ఎదురు చూస్తున్నారు. ఇక సినిమా విషయానికి వస్తే, 'మన శంకర్ వరప్రసాద్ గారు' ఒక పూర్తి స్థాయి ఫ్యామిలీ, కామెడీ ఎంటర్టైనర్‌గా రూపొందింది. ఇప్పటికే సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ లభించింది. లేడీ సౌత్ సూపర్ స్టార్ నయనతార మరోసారి చిరంజీవితో జతకట్టడం ఈ సినిమాకు మరింత ఆకర్షణగా మారింది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'సైరా నరసింహారెడ్డి' మంచి విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్, టీజర్, ట్రైలర్, పాటలు అన్నీ కూడా ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన తెచ్చుకున్నాయి. కేథరిన్ థ్రేసా, సచిన్ ఖేడ్కర్, శరత్ సక్సేన, హర్షవర్ధన్, అభినవ గోమఠం, రఘు బాబు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. వెంకటేష్ విషయానికి వస్తే, గత ఏడాది సంక్రాంతికి విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో ఆయన భారీ బ్లాక్‌బస్టర్ అందుకున్నారు. అదే దర్శకుడు అనిల్ రావిపూడితో మళ్లీ ఈసారి హీరోగా కాకుండా కీలక పాత్రలో రావడం ఆసక్తిని కలిగిస్తోంది. ఈ సంక్రాంతికి మరోసారి వెంకటేష్ లక్ కలిసి వస్తుందా? అలాగే చిరంజీవికి ఈ సినిమా మరో విజయాన్ని అందిస్తుందా? అన్నది రిలీజ్ తర్వాత తేలనుంది.

## సంక్రాంతి ధమాకా..
## ఓటీటీలోకి వచ్చేస్తున్న 'గుర్రం పాపిరెడ్డి'

టాలీవుడ్ యువ నటుడు నరేష్ అగస్త్య, 'జాతి రత్నాలు' ఫేమ్ ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన క్రేజీ క్రైమ్ కామెడీ ఎంటర్టైనర్ గుర్రం పాపిరెడ్డి. గతేడాది డిసెంబర్‌లో థియేటర్లలో విడుదలై తనదైన శైలిలో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ సందడికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ జీ5 (వవ5) ఈ సినిమా డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. సంక్రాంతి పండుగ కానుకగా జనవరి 16, 2026 నుంచి ఈ చిత్రం జీ5లో స్ట్రీమింగ్ కానుంది. "జర భద్రంండ ఇదంతా మోసం!" అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా, పండుగ సెలవుల్లో ఓటీటీ ప్రియులకు ఫుల్ ఎంటర్టైన్మెంట్ అందించడం ఖాయంగా కనిపిస్తోంది. ఖమ్మం జిల్లాకు చెందిన గుర్రం పాపిరెడ్డి (నరేష్ అగస్త్య) ఎలాగైనా తక్కువ సమయంలో కోటీశ్వరుడు కావాలని కలలు కంటుంటాడు. ఈ క్రమంలోనే నర్స్ సౌదామిని (ఫరియా అబ్దుల్లా)తో కలిసి ఒక 'డెడ్ బాడీ' మార్పిడికి సంబంధించిన రిస్కీ ప్లాన్ వేస్తాడు. ఈ ప్రయాణంలో వారికి ఎదురైన వింత మనుషులు, ఊహించని ట్విస్టులు, అడుగడుగునా పండించే నవ్వుల సమాహారమే ఈ సినిమా. హాస్య బ్రహ్మ బ్రహ్మానందం, కోలీవుడ్ స్టార్ కామెడీ నటుడు యోగి బాబు కీలక పాత్రల్లో నటించడం ఈ సినిమాకు అతిపెద్ద ప్లస్ పాయింట్. వీరిద్దరి టైమింగ్ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తుంది. మురళీ మనోహర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రాజ్ కుమార్ కసిరెడ్డి, జీవన్ కుమార్ ఇతర ముఖ్య పాత్రల్లో మెరిశారు.







## ఓటీటీలోకి శోభితా ధూళిపాళ్ల సస్పెన్స్ థ్రిల్లర్
## 'చీకటిలో'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే

దక్షిణాది సినిమాలతో పాటు బాలీవుడ్‌లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న టాలెంటెడ్ నటి శోభితా ధూళిపాళ్ల త్వరలో ఒక పవర్‌ఫుల్ సస్పెన్స్ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ అక్కినేని కోడలు నటించిన తాజా చిత్రం 'చీకటిలో'. ఈ సినిమాకు శరత్ కొప్పిశెట్టి దర్శకత్వం వహిస్తుండగా.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రాబోతుంది. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో నేరుగా ఓటీటీలోకి రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి స్ట్రీమింగ్ తేదీని వెల్లడించింది చిత్రబృందం. ఈ సినిమాను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో జనవరి 23 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది.

## నవీన్ పొలిశెట్టి
## 'అనగనగా ఒక రాజు' ట్రైలర్ విడుదల

టాలీవుడ్ నటుడు నవీన్ పొలిశెట్టి తన కామెడీతో మరోసారి థియేటర్లలో నవ్వుల జాతర సృష్టించడానికి సిద్ధమయ్యారు. సంక్రాంతి రేసులో నిలిచిన మోస్ట్ అవేటెడ్ మూవీ 'అనగనగా ఒక రాజు' థియేట్రికల్ ట్రైలర్‌ను చిత్ర బృందం నేడు (జనవరి 8న) అత్యంత గ్రాండ్‌గా విడుదల చేసింది. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ ట్రైలర్ చూస్తుంటే నవీన్ పొలిశెట్టి మరోసారి బాక్సాఫీస్ వద్ద తన కామెడీ పవర్‌ను పక్కాగా చూపించబోతున్నట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా కింగ్ అక్కినేని నాగార్జున ఈ ట్రైలర్‌కు వాయిస్ ఓవర్ అందించడం ఒక పెద్ద సర్ప్రైజ్ అని చెప్పాలి. రాజు గారి కోసం బంగార్రాజు రంగంలోకి దిగారు అన్నట్లుగా సాగిన ఆయన బేస్ వాయిస్ ట్రైలర్‌కు మరింత జోష్‌ను అదనపు ఆకర్షణను ఇచ్చింది. గోదావరి జిల్లా నేపథ్యంలో, పెళ్లి చుట్టూ తిరిగే గందరగోళం మరియు హుషారైన డైలాగ్స్‌తో ట్రైలర్ ఆద్యంతం వినోదాత్మకంగా సాగింది. ఇందులో నవీన్ ఎనర్జీకి తోడు, హీరోయిన్ మీనాక్షి చౌదరి అందం కూడా సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. మరోవైపు ఈ ఏడాది సంక్రాంతి పోటీ అత్యంత రసవత్తరంగా ఉండబోతుంది. ప్రభాస్ 'ది రాజా సాబ్', చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు' వంటి భారీ చిత్రాల మధ్య జనవరి 14న 'అనగనగా ఒక రాజు' తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. 'జాతి రత్నాలు' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నవీన్ చేస్తున్న ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్ కావడంతో ట్రేడ్ వర్గాల్లో కూడా ఈ సినిమాపై గట్టి నమ్మకం ఉంది. మారి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ సంగీతాన్ని అందించగా, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించాయి.




### ప్రీమియర్‌లకు ముందే
### రికార్డుల దిశగా 'ది రాజాసాబ్'..
### ప్రభాస్ క్రేజ్ మరోసారి ప్రూవ్

డార్లింగ్ ప్రభాస్ హీరోగా తెరకెక్కిన తాజా చిత్రం 'ది రాజాసాబ్' విడుదలకు ముందే బాక్సాఫీస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మారుతి దర్శకత్వంలో హారర్‌ఫాంటసీ జానర్‌లో రూపొందిన ఈ సినిమా, జనవరి 8, 2026 నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్ షోలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్లు, ట్రైలర్, ప్రమోషన్ కంటెంట్ సినిమాపై అంచనాలను భారీగా పెంచాయి. సినిమా రిలీజ్‌కు ముందే నార్త్ అమెరికా మార్కెట్‌లో అరుదైన ఘనత సాధించడం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రీమియర్ షోలు ప్రారంభమయ్యేలోపే అక్కడ ఒక మిలియన్ డాలర్ల గ్రాస్ కలెక్షన్ దాటడం విశేషంగా మారింది. ప్రభాస్‌కు విదేశాల్లో ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్, ముందస్తు బుకింగ్స్‌లో స్పష్టంగా కనిపిస్తోందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. తొలి టాక్ పాజిటివ్‌గా వస్తే, అక్కడ కలెక్షన్లు మరింత వేగంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల కొన్ని పెద్ద సినిమాలు వాయిదా పడటంతో అంతర్జాతీయ మార్కెట్‌లో 'ది రాజాసాబ్'కు అనుకూల వాతావరణం ఏర్పడింది. ముఖ్యంగా థియేటర్ల సంఖ్య పెరగడం, ప్రైమ్ షో టైమింగ్స్ ఈ సినిమాకు కలిసొచ్చాయని సమాచారం.



# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

**డెస్క్ జర్నలిస్టులకు అన్ని సంక్షమ పథకాలు వర్తింపు**

**టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**



**మహబూబ్నగర్ జనవరి 10:(స్మైన్యూస్):** వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు వస్తాయని ఇందులో ఎవరు అపోహ చెందాల్సిన అవసరం లేదని టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కొందరు కావాలని పని కట్టుకొని డెస్క్ జర్నలిస్టుల విషయములో దుష్ప్రచారం చేస్తున్నారని డెస్కు జర్నలిస్టులకు ప్రతి సంక్షమ పథకం వర్తింప చేస్తామని, బస్సు పాసులు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల విషయంలోనూ వర్తింపజెస్తామని స్పష్టం చేశారు. 60 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన టి యు డబ్ల్యూ జె యూనియన్ నిరంతరంగా జర్నలిస్టుల పక్షనే పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఏ ప్రభుత్వానికి కొమ్ము కాసే యూనియన్ కాదని, జర్నలిస్టుల సంక్షమం అభివృద్ధి యూనియన్ అంతిమ లక్ష్యం అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో అతి త్వరలోనే జర్నలిస్టులకు శిక్షణ తరగతులు, హెల్త్ క్యాంపులో నిర్వహిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలోనూ యూనియన్ కట్టుబడి ఉందని, వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు అక్రిడేషన్లు తప్పనిసరిగా వర్తింప చేస్తామని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 252 పై కొందరు విష ప్రచారం చేస్తున్నారని, ఈ జీవో వల్ల ఏ ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు అన్యాయం జరగదని మరోసారి పునరుద్ఘాటించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు సంక్షమ ఫలాలు అందిస్తామని పేర్కొన్నారు. అంతకముందు యూనియన్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కాటం నాగరాజు అధ్యక్షతన జిల్లా తొలి కార్యవర్గ సమావేశం. యూనియన్ లో పలు తీర్మానాలను ఆమోదించారు. సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సతీష్ కుమార్ రెడ్డి, కోశాధికారి జిల్లెల రఘు,, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు పవన్ కుమార్ రెడ్డి, భాస్కర రావు ఐలమోని శేఖర్, గోకులం వెంకటేష్, మెహరాజ్, రవీందర్ గౌడ్, గొడుగు వెంకటయ్య, రాజు గౌడ్, ప్రభాకర్, వేణు చారి, శివ, అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు గుర్తింపు పొందవచ్చు...

**మీా మేఘారెడ్డి**





**వనపర్తి, జనవరి 10(స్మైన్యూస్):**బిక్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, యువతి, యువకులు, విద్యార్థులు ఉన్నత విద్యతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి రానించాలని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించే జిల్లాస్థాయి క్రికెట్ క్రీడా పోటీలను వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రీడా పోటీలతో యువకుల మధ్య స్నేహభావం పెంపొందుతోందని, దాంతోపాటు దేహదారుద్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారులి మృతి చెందిన క్రికెట్ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ గారి జ్ఞాపకార్థం ఈ క్రీడలు నిర్వహించే నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారులి ఈ క్రీడను నిర్వహించేందుకు సహకరించిన యువకులకు గ్రామ గ్రామ పెద్దలను సైతం ఎమ్మెల్యే అభినందించారులి క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని జన్మనిచ్చిన గ్రామానికి కన్న తల్లిదండ్రులకు యువకులు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారులిబిబిలికార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగా రవి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, పెద్దమందడి మాజీ ఉపసర్పంచ్ జావేద్, న్యాయవాది త్రినాథ్, రాఘవేందర్, నాయకులు నరేష్ పలువురు నాయకులు, కార్యకర్తలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# 73 మంది ఎంపీల రిటైర్మెంట్..

**న్యూఢిల్లీ, జనవరి 10:**ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నలుగురు ఎంపీలు పదవీ విరమణ చేయనున్నారు. ఈ మేరకు రాజ్యసభ సచివాలయం ఈ సంవత్సరం రిటైర్ కాబోయే రాజ్యసభ సభ్యుల జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ ఏప్రిల్ 9న రిటైర్ కానున్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి వైసీపీ ఎంపీలు అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్, టీడీపీ సభ్యుడు సానా సతీశ్కు జూన్లో రాజ్యసభ సభ్యత్వం ముగుస్తుంది.రాజ్యసభ నుంచి 2026లో మొత్తం 73 మంది రిటైర్ కానున్నారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్ పూరీ, కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ్ సింగ్, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగొయ్ల పదవీ కాలం ముగుస్తుంది. పెద్దల సభలో ఖర్గే ప్రతిపక్ష నేత కావడంతో ఆయనకు మరోసారి అవకాశం దక్కవచ్చు.మహారాష్ట్ర నుంచి నలుగురు, తమిళనాడు నుంచి ఆరుగురు, ఒడిశా నుంచి నలుగురు, పశ్చిమ బెంగాల్ నుంచి ఐదుగురు, అసోం నుంచి ముగ్గురు, బీహార్ నుంచి ఐదుగురు, ఛత్తీస్గఢ్ నుంచి ఇద్దరు, హర్యానా నుంచి ఇద్దరు, హిమాచల్ ప్రదేశ్ నుంచి ఒకరు, గుజరాత్ నుంచి నలుగురు, ఝూర?ండ్ నుంచి ఇద్దరు, మధ్యప్రదేశ్ నుంచి ముగ్గురు, రాజస్థాన్ నుంచి ముగ్గురు, ఉత్తర ప్రదేశ్ నుంచి పదిమంది, కర్ణాటక నుంచి నలుగురు, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, ఉత్తరాఖండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఒక్కరు చొప్పున రిటైర్ కానున్నారు.

# బీజేపీ అంటే భ్రష్ట జనతా పార్టీ



బీజేపీ పాలిత ప్రభుత్వాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. బీజేపీని భ్రష్ట జనతా పార్టీగా అభివర్ణించిన రాహుల్, అవినీతి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని దుయ్యబట్టారు. పేదలు, కార్మికులు, మధ్యతరగతి ప్రజల అభివృద్ధిలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. అంకిత భండారీ హత్య కేసు లాంటి కేసుల్లో నిందితులకు రక్షణ ఎలా లభిస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

"దేశవ్యాప్తంగా భ్రష్ట (అవినీతి) జనతా పార్టీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నాయి. బీజేపీలో పై నుంచి కింది స్థాయి వరకు అవినీతి, అధికార దుర్వినియోగం వ్యాప్తి చెందింది. వారి పాలనలో పేదలు, నిస్సహాయులు, కార్మికులు, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారి దృష్టిలో వీరంతా కేవలం గణాంకాలు మాత్రమే. అభివృద్ధి పేరుతో దోపిడీ వ్యవస్థ నడుస్తోంది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉత్తరాఖండ్ అంకితా భండారీ కేసులో ఈ రోజుకీ ఒకటే ప్రశ్న తలెత్తుతోంది. అధికారంలోనే ఏ బీజేపీ వీఐపీ నిందితులను రక్షిస్తున్నారుల అందరికీ సమన్యాయం ఎప్పుడు దక్కుతుంది అలాగే ఉత్తర్ప్రదేశ్లోని ఉన్నావ్ రేప్ కేసులోనూ నిందితులను రక్షిస్తున్నారు. ఇందౌర్లో కలుషిత నీరు తాగి మరణించినా, గుజరాత్, హరియాణా, దిల్లీలో కలుషిత నీరు, గాలితో చనిపోయినా అందరిలోనూ ఒకటే వ్యాధుల భయం ఉంది."

**'బిలియనీర్ల కోసం డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు'**

ఆస్పత్రుల్లో మరణాలు సహా పాలన వైఫల్యంపైనా రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీజేపీ అవినీతి పాలనలో ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు కూలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వీటన్నింటికీ ప్రభుత్వం బాధ్యత వహించకుండా కేవలం పరిహారం, పబ్లిసిటీ మాత్రమే చేస్తుందని విమర్శించారు. ప్రజా భద్రతతో పాటు పర్యావరణ విధ్వంసం పైనా ఆరోపణలు చేశారు. మోదీజీ కేవలం బిలియనీర్ల కోసం డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని దుయ్యబట్టారు. బిలియనీర్ల కోసం నిబంధనలను మారుస్తూ ప్రజల జీవితాలను ఫణంగా పెడుతున్నారని విమర్శించారు.

'ప్రతిరోజు ఎవరో ఒకరి జీవితాన్ని ఇది చిదిమేస్తుంది'

"రాజస్థాన్లోని ఆరావళి పర్వతాల నుంచి మిగిలిన ప్రకృతి సంపద వరకు కోటీశ్వరుల కళ్లు పడిన ప్రాంతాల్లో నిబంధనలను మారిపోయాయి. పర్వతాలను ధ్వంసం చేస్తున్నారు. అడవులను నరికేస్తున్నారు. వీటికి ప్రతిఫలంగా ప్రజలు దుమ్ము, కాలుష్యం, విపత్తులను ఎదుర్కొంటున్నారు. దగ్గు మందు తాగి చిన్నారుల మరణించారు. ఆస్పత్రుల్లో ఎలుకలు కొరికి నవజాత శిశువులు చనిపోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో పైకప్పులు కూలిపోయి పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ఇది బాధ్యతారాహిత్యం కాదు. అవినీతి వల్ల తలెత్తిన పర్యావసనాలు. వంతెనలు కూలాయి. రోడ్లు దెబ్బతిన్నాయి. రైలు ప్రమాదాల్లో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇన్ని జరిగినా బీజేపీ ప్రభుత్వం ప్రతీసారి ఒకటే చేస్తుంది. ఫొటోలకు ఫోజులు, ట్వీట్లు, ఫొటోలు, సంతాపాలు, పరిహారాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. మోదీజీ కేవలం బిలియనీర్ల కోసం డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఈ డబుల్ ఇంజిన్ అభివృద్ధిలో కాదు విధ్వంసంలో వేగంగా వెళ్తుంది. ప్రతిరోజు ఎవరో ఒకరి జీవితాన్ని ఇది చిదిమేస్తుంది." అని రాహుల్ గాంధీ అన్నారు.

## గాజాలో పాక్ సైన్యం వద్దు... నమ్మకం లేని దేశాలతో పనిచేయలేం




గాజాలో శాంతిని పర్యవేక్షించేందుకు ఉద్దేశించిన అంతర్జాతీయ బలగాల్లో పాకిస్థాన్ సైన్యాన్ని కూడా చేర్చాలన్న ప్రతిపాదనను ఇజ్రాయెల్ తీవ్రంగా వ్యతిరేకించింది. తాము విశ్వసించని, సరైన దౌత్య సంబంధాలు లేని దేశాలతో కలిసి పనిచేయలేమని స్పష్టం చేసింది. అమెరికా ప్రతిపాదించిన ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్లో పాకిస్థాన్ సైన్యాన్ని కూడా భాగం చేయాలని వాషింగ్టన్ భావిస్తున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ఈ మేరకు తన అధికారిక వైఖరిని వెల్లడించింది. భారత్లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలను వెల్లడించారు. "మేము నమ్మకంగల దేశాలతోనే కలిసి పనిచేయగలం. పాకిస్థాన్తో మాకు అలాంటి సంబంధాలు లేవు" అని ఆయన తేల్చిచెప్పారు. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కర్-ఏ-తోయిబా, జైష్-ఏ-మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలతో హమాస్కు సంబంధాలు బలపడుతున్నాయని ఇజ్రాయెల్ ఆందోళన వ్యక్తం చేసింది. గత మూడేళ్లుగా హమాస్ సీనియర్ కమాండర్ నజీ జహీర్ తరచూ పాకిస్థాన్లో పర్యటించి ఆయా సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతున్నట్లు తమ వద్ద ఇంటెలిజెన్స్ సమాచారం ఉందని అజార్ పేర్కొన్నారు. గాజాలో ఎలాంటి రాజకీయ పరిష్కారం లేదా పునర్నిర్మాణం చేపట్టాలన్నా ముందుగా హమాస్ను పూర్తిగా నిర్మూలించడం తప్పనిసరి అని ఇజ్రాయెల్ గట్టిగా చెబుతోంది. హమాస్ ఉనికిలో ఉండగా శాంతి పరిరక్షణ దళాలను పంపడంలో అర్థం లేదని, హమాస్తో పోరాడటానికి చాలా దేశాలు సిద్ధంగా లేవని ఆయన గుర్తుచేశారు. ఈ అంశంపై ఇజ్రాయెల్ ఇంత బహిరంగంగా, అధికారికంగా స్పందించడం ఇదే మొదటిసారి.

## మోదీ ఫోన్ చేయలేదన్న అమెరికా వ్యాఖ్యలపై స్పందించిన భారత్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్నకు ప్రధాని మోదీ ఫోన్ చేయకపోవడం వల్లే భారత్తో వాణిజ్య ఒప్పందం కుదరలేదన్న అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. లుట్నిక్ వ్యాఖ్యలను భారత్ తప్పుబట్టింది. ఇరుదేశాలకు సంబంధించి వివిధ అంశాల్లో గత సంవత్సరం ప్రధాని మోదీ, ట్రంప్ ఎనిమిదిసార్లు ఫోన్లో సంభాషించుకున్నారని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై అమెరికా అదనపు ఆంక్షలు విధించే బిల్లుపై తమకు అవగాహన ఉందని, ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది. అమెరికా వాణిజ్య శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలను చూశామని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించేందుకు గత సంవత్సరం ఫిబ్రవరి 13 నాటికే ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయని అన్నారు. నాటి నుంచి పరస్పర ప్రయోజనం చేకూరే వాణిజ్య ఒప్పందం కోసం ఇరుపక్షాలు పలుమార్లు సంప్రదింపులు జరిపాయని తెలిపారు. వీటికి సంబంధించి అమెరికా మంత్రి వ్యాఖ్యల్లో స్పష్టత కనిపించలేదని అన్నారు. పలుమార్లు ఒప్పందానికి దగ్గరగా వచ్చామని, ఇప్పటికీ దీనిపై ముందుకు వెళ్లడానికి ఆసక్తిగా ఉన్నామని అన్నారు.

## దేశంలో ఆందోళనలు... ట్రంప్పై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ తీవ్ర ఆగ్రహం



ఇరాన్లో 13వ రోజు ప్రభుత్వ వ్యతిరేక అల్లర్లు కొనసాగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ను ఉద్దేశించి ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతర దేశాలకు సూచనలు చేసే ముందు సొంత దేశంపై దృష్టి సారించాలని హితవు పలికారు. దేశంలోని ఆందోళనకారులకు సైతం ఆయన హెచ్చరిక జారీ చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మల్లా వ్యవహరించే వారిని సహించే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. ఇతర దేశాధ్యక్షుడిని సంతోషపెట్టేందుకు సొంత వీధులను నాశనం చేసుకుంటున్నారని ఇరాన్ ఆందోళనకారులను ఉద్దేశించి అన్నారు. సొంత దేశంలో అశాంతిని రగిలించేందుకు పాశ్చాత్య శక్తులకు కొందరు వంత పాడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రవాసంలో తలదాచుకున్న యువరాజు రెజా పహ్లవి ఇచ్చిన పిలుపు మేరకు ఇరాన్లో ఆందోళనకారులు పెద్ద ఎత్తున రోడ్ల పైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. దేశంలో ఇంటర్నెట్, టెలిఫోన్ సేవలు నిలిపివేసినప్పటికీ ఆందోళనకారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ స్పందించారు.

## ఘోర ప్రమాదం.. బస్సు లోయలో పడి ఏడుగురు మృతి



హిమాచల్ ప్రదేశ్లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోయలోకి పడిపోయింది ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం సిర్మౌర్ జిల్లాలోని రేణుకాజీ అసెంబ్లీ నియోజకవర్గంలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ప్రైవేటు బస్సు ప్రయాణికులతో వెళ్తోంది. అయితే బస్సు హరిపుర్ధార్ మార్కెట్ సమీపంలోకి రాగానే ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి 60 మీటర్ల లోతైన లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137